





# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 1, మే 2024 | 16 పేజీలు


# అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు

అభ్యర్థులకు గుర్తులు కేటాయించిడంతో గ్రామాల్లో గుర్తులు చూపిస్తూ ప్రచారం షురూ చేశారు. ఎన్నికల ప్రచార సామాగ్రిని సిద్దం చేసుకుని ప్రచారంలోకి దూకారు. కేవలం 11 రోజులు గుడువు మాత్రమే ఉండడంతో ప్రచారాన్ని వేగవంతం చేస్తున్నారు. నల్లగొండ లోక్‌సభ స్థానం పరిధిలో 2019లో జరిగిన ఎన్నికల్లో 27 మంది అభ్యర్థులు రంగంలో నిలవగా ఈ సారి 22 మంది అభ్యర్థులు మాత్రమే రంగంలో నిలిచారు. 16 మంది అభ్యర్థులకు ఒక బ్యాలెట్ యూనిట్‌ను కేటాయిస్తారు. 22 మంది అభ్యర్థులు పోటీలో ఉండటంతో రెండు బ్యాలెట్ యూనిట్లను ప్రతి పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.

వివరాలు 2లో..




**ప్రభాతవార్త, సూర్యాపేట :** నల్లగొండ, భువనగిరి లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ పూర్తవడంతో ఎన్నికల అధికారులు బరిలో నిలిచిన అభ్యర్థులకు గుర్తులు కేటాయించారు. నల్లగొండ లోక్‌సభ స్థానంలో 22 మంది అభ్యర్థులు, భువనగిరి లోక్‌సభ పరిధిలో 39 మంది అభ్యర్థులు రంగంలో నిలిచారు.

- నల్లగొండ లోక్‌సభ పరిధిలో రెండు బ్యాలెట్ యూనిట్లు
- భువనగిరి లోక్‌సభ పరిధిలో మూడు బ్యాలెట్ యూనిట్లు
- ఇక గుర్తులతో అభ్యర్థుల ప్రచారం షురూ





## పది ఫలితాల్లో

- పదవ తరగతిలో 96.91 ఉత్తీర్ణత
- రాష్ట్రంలో ఆరవ స్థానంలో నిలిచిన సూర్యాపేట జిల్లా
- నల్లగొండ జిల్లాలో 96.11 శాతం ఉత్తీర్ణత
- తొమ్మిదవ స్థానంలో నిలిచిన నల్లగొండ
- భువనగిరి జిల్లాలో 90.44 శాతం ఉత్తీర్ణత
- 25వ స్థానంలో నిలిచిన యాదాద్రి భువనగిరి

# బాలికలదే హవా



**ప్రభాతవార్త, సూర్యాపేట :** పదవ తరగతి వార్షిక పరీక్ష ఫలితాలు మంగళవారం అధికారులు విడుదల చేశారు. ఫలితాల్లో రాష్ట్రంలో సూర్యాపేట జిల్లా ఆరవ స్థానంలో నిలువగా, నల్లగొండ జిల్లా తొమ్మిదవ స్థానంలో, యాదాద్రి భువనగిరి జిల్లా 25వ స్థానంలో నిలిచింది. సూర్యాపేట జిల్లాలో 96, 91 శాతం ఉత్తీర్ణులు కాగా, నల్లగొండ జిల్లాలో 96.11 శాతం ఉత్తీర్ణత సాధించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 90.44 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఫలితాల్లో బాలికల హవానే కొనసాగుతుంది. మార్చి 18 నుంచి ఏప్రిల్ రెండు వరకు వార్షిక పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత వెంటనే జవాబు పత్రాల మూల్యాంకనము చేపట్టి యుద్ధ ప్రాతిపదికపై పూర్తి గావించి ఫలితాలను అనుకున్న సమయంలో విడుదల చేశారు. సూర్యాపేట జిల్లాలో 11,910 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 11,542 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 6,198 మంది బాలురగాను 5,960 ఉత్తీర్ణులయ్యారు. 5,712 మంది బాలికల గాను 5,582 మంది బాలికలు పాసయ్యారు.

2వ పేజీలో...

# బీఆర్ఎస్‌ను వీడుతున్న కీలక నేతలు



16లో...

- క్యూ కట్టి కాంగ్రెస్‌లో చేరుతున్న ద్వితీయశ్రేణి నాయకులు
- గులాబీ నాయకత్వాన్ని కలవర పెడుతున్న జంప్ జిలానీలు
- కాంగ్రెస్ క్యాడర్‌లో నయా జోష్ ...

# ప్రతి ఓటరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే



16లో...

# అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు

మొదటి పేజీ తరువాయి

ఈ ఏర్పాటు పనుల్లో నిమగ్నమయ్యారు. ఇప్పటికే అధికారులు పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సౌకర్యాలను కల్పిస్తున్నారు. ఏ క్రమంలో నల్లగొండ లోక్‌సభ స్థానంలో 39 మంది అభ్యర్థులు రంగంలో నిలిచారు. 2019లో జరిగిన ఎన్నికలు కేవలము 13 మంది మాత్రమే పోటీ చేశారు. ఒక్క బ్యాలెట్ యూనిట్‌తో సరిపోయింది. ఈ సారి 39 మంది అభ్యర్థులు రంగంలో నిలవడంతో మూడు బ్యాలెట్ యూనిట్లు ఏర్పాటు చేయక తప్పదు. ఏర్పాట్లు అధికారులు నిమగ్నమయ్యారు. నల్లగొండ లోక్‌సభ పరిధిలో 17,25,465 మంది ఓటర్లు ఉన్నారు. పురుషులు 8,44,843 మంది కాగా, మహిళలు 8,80,453 మంది ఉన్నారు. ట్రాన్స్ జెండర్లు 169 మంది ఉన్నారు. మహిళా ఓటర్లు అధికంగా ఉండడంతో అభ్యర్థుల గెలుపు, ఓటమిలో వారు ప్రముఖ పాత్ర పోషించనున్నారు. అనుబంధ ఓటర్ల జాబితాలను విడుదల చేశారు. స్వతంత్ర అభ్యర్థులకు గుర్తులను కేటాయించడంతో వారు ప్రచార పనిలో మునిగి తేలుతున్నారు. ఇది ఇలా ఉండగా దివ్యాంగులు, వయోవృద్ధులు ఇంటి నుండి ఓటు వేసే అవకాశం ఎన్నికల సంఘం కల్పించింది. 85 సంవత్సరాలు నిండిన వయోవృద్ధులు మే 3 నుంచి ఇంటి నుండి ఓటు వేసుకోవచ్చు దరఖాస్తులు చేసుకున్న వారి వివరాలు అధికారుల వద్ద ఉండడంతో నేరుగా ఇంటికొచ్చి ఓట్లు వేయించుకోనున్నారు. నామినేషన్ల ఉపసంహరణ ముగియడంతో ప్రచారం ఊపందుకున్న నేపథ్యంలో అధికారులు నిఘా పెంచారు. అనుమతి లేకుండా వాహనాలను ప్రచారాలకు వినియోగిస్తే ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారము చర్యలు తీసుకునేందుకు సిద్ధమయ్యారు. చెక్‌పోస్ట్‌ల వద్ద నిఘా మరింత పెంచారు. చెక్‌పోస్ట్‌ల వద్ద వాహనాల నెంబర్లను నమోదు చేసుకుంటున్నారు. పోలింగ్ సమయంలో ఈవీఎంలు పనిచేయకపోతే వెంటనే కొత్తవాటిని ఏర్పాటు చేసేలా టీములను సిద్ధంగా ఉంచుతున్నారు. ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు. అదనపు సహాయ పోలింగ్ కేంద్రాలను సైతం ఏర్పాటు చేస్తున్నారు. ఓటు కలిగిన వారంతా ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ సారి ఎన్నికల్లో భువనగిరి లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో 1,70,593 ఓట్లు పెరిగాయి. నల్లగొండ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో 43,397 ఓట్లు పెరిగాయి. దీంతో ఓటింగ్ శాతాన్ని పెంచే దిశగా అధికారులు కసరత్తు చేస్తున్నారు.

# పదవ తరగతిలో 96.91 ఉత్తీర్ణత

మొదటి పేజీ తరువాయి

జిల్లా వ్యాప్తంగా 96.91 శాతం ఉత్తీర్ణత సాధించారు. నల్లగొండ జిల్లాలో 19,263 మంది విద్యార్థులకు గాను 18,513 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బాలురు 10,093 గాను 9,165 మంది, బాలికలు 9,164 మందికి గాను 8,898 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. జిల్లా వ్యాప్తంగా బలుర శాతం 95.21 శాతం, బాలికలు 97.10 శాతం ఉత్తీర్ణులయ్యారు. మొత్తంగా 96.11 శాతం మంది విద్యార్థులు నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉత్తీర్ణత సాధించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 9,108 మంది విద్యార్థులకు గాను 8,237 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 4,571 మంది బాలుర గాను 4,032 మంది పాసయ్యారు. బాలికలు 4,537 మందికి గాను 4,205 పాసయ్యారు. జిల్లా వ్యాప్తంగా 90.44 శాతం విద్యార్థులు పాసయ్యారు. బాలుర శాతము 88.21 కాగా, బాలికల శాతం 92.88 శాతం పాసయ్యారు. సూర్యాపేట జిల్లాలో 96.16శాతం బాలురు ఉత్తీర్ణులు కాగా, 97.72 శాతం బాలికలు పాసయ్యారు. మొత్తంగా సూర్యాపేట జిల్లాలో 96.91 శాతం ఉత్తీర్ణులయ్యారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు కూడా పలు పాఠశాలల్లో 10 జీపీఏ సాధించారు. సూర్యాపేట, నల్లగొండ జిల్లాల్లో మెరుగైన ఫలితాలు సాధించారు.

# బూర నర్సయ్యకై కదం తొక్కిన రాజాపేట మండలం

## పల్లె పల్లెన బ్రహ్మరథం పట్టిన మండల ప్రజలు



**రాజాపేట ప్రభాతవార్త:** రాజాపేట మండలం బేగంపేట, రేణిగుంట, రాజాపేట, నమిల, దూది వెంకటాపురం, రఘునాథపురం గ్రామాల్లో సోమవారం రాత్రి ఎన్నికల ప్రచారంలో భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు, ప్రస్తుత బీజేపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ రోడ్ షోలో పాల్గొని మాట్లాడారు. మహిళలు, ప్రజలు, రైతులు, యువకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రవేశ పెడుతున్న అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు, ఉచిత రేషన్ బియ్యం, ఉజ్వల పథకం గ్యాస్, కరోనా టీకా, ఉపాధి హామీ పథకం, పీఎం కిసాన్ రూ.6వేలు, రైతులకు ఇచ్చిన ఘనత బీజేపీ ప్రధాని నరేంద్ర మోదీకి దక్కిందని అన్నారు. ఢిల్లీలో మోదీ, భువనగిరిలో బూర అనే నినాదంతో ప్రతి ఒక్కరు కమలం పువ్వు గుర్తు మీద ఓటు వేసి గెలిపించాలని కోరారు. తాను ఎంపీగా గెలిచాక చేసిన అభివృద్ధికి నిదర్శనమని, ప్రస్తుతం పార్లమెంట్‌లో జరిగిన, జరుగుతున్న అభివృద్ధి పనులు వివరించారు. తాను ప్రతిపక్షంలో ఉండి మోదీ సహకారంతో అభివృద్ధి చేసానని, ఇప్పుడు బీజేపీ ఎంపీ అభ్యర్థిగా భువనగిరి పార్లమెంట్ నుంచి ఎంపీగా అభ్యర్థిగా వొస్తున్న అని, కమలం పువ్వుపై ఓటు వేసి భారీ మెజార్టీ ఇచ్చి గెలిపిస్తే కేంద్ర సహకారంతో మరిన్ని సంక్షేమ అభివృద్ధి సాధించవచ్చని తెలియజేశారు. రాజాపేట మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు దాచేపల్లి రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాసులు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కస్తూరి మాధురి చంద్ర, మాజీ మండల అధ్యక్షులు కాయితి బాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు గవ్వల సిద్దేశ్వర్, గాండ్ల నర్సింగరావు, గుజ్జ రామచంద్రం, మాజీ సర్పంచ్ మేకల మమత రమేష్, కిసాన్ మోర్చా అధ్యక్షులు మెండు భగవాన్ రెడ్డి, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ నాయక్, కానుగంటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గురుకుల పాఠశాలలో నూరు శాతం ఉత్తీర్ణత






**రాజాపేట ప్రభాతవార్త:** రాజాపేట మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఎస్ఎస్సీలో ఉత్తీర్ణత నూరు శాతం సాధించిందని ప్రిన్సిపాల్ తెలిపారు. మంగళవారం వివరాలు తెలుపుతూ 76 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా మొత్తం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. పి.సాయి చరణ్ 9.2 జీపీఏ, ఎన్.రోహిత్ 9.2, ఏ.అవినాష్, ఏ.రంజిత్, ఏ.శివ, పి.సాయివిగ్నేష్‌లు 9 జీపీఎస్ సాధించినట్లు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయ బృందానికి ప్రిన్సిపాల్ అభినందనలు తెలియజేశారు.

# రిజర్వేషన్లు ఎత్తివేయడానికి 400 సీట్లు బీజేపీ ఎత్తుగడ

### కాంగ్రెస్ పాలనపై అబద్ధపు ప్రచారం

### నిజమైన లౌకికవాదం కాంగ్రెస్‌లోనే ఉంది

**కోదాడ రూరల్,ప్రభాతవార్త:** నల్గొండ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరి రఘువీరా రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. మంగళవారం పట్టణంలోని పెరిక భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విజయ సంకల్ప యాత్రలో భాగంగా పట్టణానికి విచ్చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్‌తోనే ప్రజాపాలన జరుగుతుందని, బీజేపీ వల్లే మత గర్షనలు జరుగుతున్నాయని ఆరోపించారు. రిజర్వేషన్లు ఎత్తివేయడానికి 400 సీట్లు బీజేపీ ఎత్తుగడ అని, కాంగ్రెస్ పాలనపై అబద్ధపు ప్రచారం చేయటం బీజేపీకి, బీఆర్ఎస్‌కి పనిగా మారిందని ఆరోపించారు. నిజమైన లౌకికవాదం కాంగ్రెస్‌లోనే ఉందనీ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని అన్నారు. పార్లమెంటు ఎన్నికలలో రఘువీరారెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. మొదటిసారిగా పట్టణానికి తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య రావడంతో పెరిక సంఘం నాయకులు ఘన స్వాగతం పలికారు. ముత్తినేని వీరయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావును పరిక సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బోలిశెట్టి నాగేంద్రబాబు, పెరిక సంఘం నాయకులు దొంగరి వెంకటేశ్వర్లు, కోట మల్లికార్జునరావు, పెయ్యిలి కోటేశ్వరరావు, రామనేని శ్రీనివాసరావు, వార్డు కౌన్సిలర్ తిప్పిరి శెట్టి సుశీల రాజు, ముత్తినేని కోటేశ్వరరావు, గుండు అనురాధ, రామినేని శ్రీనివాసరావు, బుడిగం నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఉన్నత చదువుల్లో కూడా రాణించాలి

### జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి



**చిట్యాల రూరల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** పదవ తరగతి పరీక్షల్లో 10 జీపిఏ సాధించి మండల టాపర్‌గా నిలిచిన చిట్యాల మండల నేరడ గ్రామంలోని జెడ్పి ఉన్నత పాఠశాలకు చెందిన కందగట్ల కీర్తన, పొట్టబత్తిని ఫణిశ్రీ మంగళవారం ఉపాధ్యాయులతో కలిసి జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన 10జీపిఏ సాధించిన విద్యార్థినీలకు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. జ్ఞాపికను బహుకరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత చదువుల్లో కూడా శ్రద్ధగా చదివిరాణించాలని సూచించారు. కీర్తన, ఫణిశ్రీలను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు బాగా చదువుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిఈబి సెక్రటరీ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు జి. రామ్మోహన్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో హాలియా పాఠశాలల విద్యార్థుల ప్రతిభ



*హాలియా, ప్రభాతవార్త. ఏప్రిల్ 30:*

మంగళవారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో హాలియా మున్సిపాలిటీలోని వివిధ పాఠశాలలకు చెందిన పదవ తరగతి విద్యార్తులు 10 జీపీఏను సాధించారు. హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పిట్టల రమ్యశ్రీ, రమావత్ రూప, కృష్ణవేణి పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్తులు పి.మనీష, పి.ఖ్యాతిరేఖ, కె.ఐశ్వర్య, ఏ.అర్జున్, ఎమ్.యువలక్ష్మణ్, లక్ష్య పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు సీహెచ్ సహస్ర, టి.సహస్రసిద్ధి, జి.వినూత్న, అర్.రితిక, అర్.రాంచరణ్, వీఎస్అర్ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్తులు సీహెచ్ సిరి, డి.ప్రీతమ్‌లు, అకాంక్ష పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు కొట్టేపాక ప్రణవి, కాంసాని సాయికుమార్, హాలియా పబ్లిక్ స్కూల్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు షేక్ అస్మా, అడెపు జోన, టైం పాఠశాలకు చెందిన విద్యార్థిని సిరిసంపద 10కి 10 జీపీఏ, అక్షయ పాఠశాలకు చెందిన ఎస్.కె. రేస్మా, డి.శివశంకర్‌లు 9.8 జీపీఏ సాధించినట్లు పాఠశాలల యాజమాన్యం పేర్కొన్నారు. అదే విధంగా అనుముల మండలం హాలియా పరిధిలోని మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల బాలికల పాఠశాల తుమ్మడంకు చెందిన 14 మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించడంతో పాటు 100 శాతం ఫలితాలు సాధించినట్లు పాఠవాల ప్రిన్సిపాల్ సంధ్య తెలిపారు. ఈసందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండా కృష్ణమూర్తి, కృష్ణవేణి పాఠశాల డైరెక్టర్ నిమ్మల లక్ష్మారెడ్డి, ఈవో శ్రీనివాస్‌రెడ్డి, జెడ్ఐ నాగేశ్వర్‌రావు, లక్ష్య పాఠశాల చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, డైరెక్టర్స్ ఎన్.సతీష్, ఎన్.విజయభాస్కర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, వీఎస్అర్ పాఠశాల ప్రిన్సిపాల్ శివర్ల వెంకటయ్య, టైం పాఠవాల డైరెక్టర్ మందా నరేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కత్తి కోటిరెడ్డి, అక్షయ పాఠశాల డైరెక్టర్ బిక్షపతి, హాలియా పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌గుప్త, మోహన్‌రావు, రవీందర్, శ్రీను,బాబు, అయా పాఠశాలల ఉపాధ్యాయ బృందం తదితరులు అభినందనలు తెలియజేశారు.

## హాలియా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌కు డాక్టరేట్

*హాలియా, ప్రభాతవార్త. ఏప్రిల్ 30:*

హాలియా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పరంగి రవికుమార్‌కు పీహెచ్‌డీ డాక్టరేట్‌ను అందజేశారు. మహాత్మా గాంధీ యూనివరిస్సటీ రసాయన శాస్త్ర విభాగంలో అసిస్టెంట్ ఫ్రొఫెసర్‌గా పని చేస్తున్న డాక్టర్ దోమల రమేష్ పర్యవేక్షణలో రెండవ పరిశోధన విద్యార్థిగా పరంగి రవికుమార్ సింథసిస్, బయోలాజికల్ అక్టవిటీ అండ్ డాకింగ్ స్టడీస్ అఫ్ 1,3,4 అక్జాడయాలజల్ 2 అఫ్ 1,8 వాపర్తరిడీస్, వాఫలీన్ అండ్ డెరివేటివ్స్ అనే అంశంపై పరిశోధన చేయగా సీనియర్ ఫ్రొపెసర్లు ఈనెల 26వ తేదీన వైవావోస్ నిర్వహించి ఫలితాలను పరీక్షల విభాగానికి అందజేశారు. ఈసందర్భంగా రవికుమార్‌కు డాక్టరేట్‌ను ప్రకటిస్తూ ఎంజీయూ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఉపేందర్‌రెడ్డి డాక్టరేట్‌ను



అందజేశారు. అనంతరం రవికుమార్ మాట్లాడుతూ తనకు పరిశోధన గైడ్‌గా వ్యవహారించిన డాక్టర్ దోమల రమేష్‌తో పాటు ఎంజీయూ వీసీ, రిజిస్ట్రార్‌లకు కృతజ్ఞతలను తెలియజేశారు. రవికుమార్‌కు డాక్టరేట్ రావడం పట్ల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, కళాశాల అధ్యాపక బృందం అభినందనలు తెలియజేశారు.

## ఎన్‌ఆర్‌ఐల ఆర్థిక సహాయం అందజేత

*సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండలం కోతులాపురం గ్రామానికి చెందిన ఏనుగు భూపాల్‌రెడ్డి గత కొంత కాలం క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స పొందుతూ చౌటుప్పల్‌లో నివాసం ఉంటున్నాడు. భూపాల్‌రెడ్డి ఇద్దరు కుమారులు చదువు కోసం పడుతున్న బాదలను హైద్రాబాద్‌లో ఉంటున్న కెవి.రెడ్డి సహకారంతో గుడిమల్కాపురంకు చెందిన మన్నె నర్సింహారెడ్డి ద్వారా అమెరికాలో ఉంటున్న ఎన్ఐఆర్ వంశీధర్‌రెడ్డి, కృష్ణారెడ్డిలు స్పందించారు. గో ఫండ్ మీ అనే సంస్థ డలాస్ కేంరదంగా విరాళాలను సేకరించారు. సేకరించిన రూ.3.50 లక్షలనరు మంగళవారం వరంగల్ ఎన్ఐటిలో చదువుతున్న ఏనుగు రాంరెడ్డి, తిరుపతి ఎన్ఐటిలో చదువుతున్న ఏనుగు లక్ష్మారెడ్డిలకు అందజేశారు. ఇటీవల కాలంలో భూపాల్‌రెడ్డికి వైద్య ఖర్చుల నిమిత్తం సైతం రూ.3.50 లక్షలను గుగుల్‌పే ద్వారా అందజేశారు. నిరుపేద కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చిన దాతలను పలువురు అభినందిచారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి గెలుపు ఖాయం

*చౌటుప్పల్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త*



పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి గెలుపుతోనే దేశం మరింత అభివృద్ధి చెందుతుందని కర్నాటక రాష్ట్ర ఐటి సెల్ కన్వీనర్ వికాస్ అన్నారు. మునుగోడు అసెంబ్లీ నియోజవకర్గ బిజెపి సమావేశం మంగళవారం చౌటుప్పల్‌లో భిక్షం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ మూడో సారి ప్రధాని కావడం ఖాయమన్నారు. బిజెపి గెలుపుతోనే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ సమావేశంలో బిజెపి నల్లగొండ జిల్లా అధ్యక్షులు డా॥నాగం వర్షిత్‌రెడ్డి, నారాయణ యాదవ్, దోనూరి వీరారెడ్డి, రామనగోని శంకర్, పోలోజు శ్రీధర్‌బాబు, గుజ్జుల సురేందర్‌రెడ్డి, రాజేంద్ర నాయక్, సుర్వి రాజు, దాచెపల్లి నర్సింహా, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, భిక్షమాచారి, కాసుల వెంకటేశం, ఊడుగు వెంకటేశం, వంగరి రఘు, బత్తుల జంగయ్య, శాగ చంద్రశేఖర్‌రెడ్డి, నర్సింహా, వనం ధనుంజయ్య, కడారి ఐలయ్య, సురేష్, మహింద్రారెడ్డి, ప్రవీణ్, సంపత్ తదితరులున్నారు.

## భువనగిరిలో గెలుపు మనదే : బిఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశం

*బీబీనగర్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త*

భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపు ఖాయమని ఆ పార్టీ ఎంపీ అభ్యర్ని క్యామ మల్లేశం స్పష్టం చేశారు. బీబీనరగ్ బిఆర్ఎస్ మండల స్థాయి సన్నాహాక సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, ఎన్నికల పరిశీలకులు నంద్యాల దయాకర్‌రెడ్డిలో కలిసి ఆయన పాల్గొని ప్రసం గించారు. గ్రూపులకు అతీతంగా సంఘటితమై కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాల ప్రజా వ్యతిరే కత విధానాలను ప్రజలకు వివరిస్తూ బిఆర్ఎస్ గెలుపుకు దోహత పడాలన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు అమరేందర్, ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, బొక్క జైపాల్‌రెడ్డి, రాచమల్ల శ్రీనివాస్, ఆకుల ప్రబాకర్, చెంగం కిషన్‌రావు, సదానందంరెడ్డి, చింతల సుదర్శన్‌రెడ్డి, గోళి సంతోష్‌రెడ్డి, మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## భర్తను హతమార్చిన భార్య

*మిర్యాలగూడ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త*



తమ అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని, ప్రియుడితో కలిసి భర్తను హతమార్చిన భార్య ఉదంతం మంగళవారం మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలం బొల్లిగుట్టతండా గ్రామంలో జరిగింది. వాడపల్లి ఎస్ఐ రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడు లావూరి నాకా(50)కు మొదటి భార్య మృతిచెందడంతో లావూరి పుల్లిని రెండవ వివాహం చేసుకున్నాడు. అదే గ్రామానికి చెందిర లావూరి రమేష్‌తో గత కొంతకాలంగా పుల్లి వివాహేతర సంబంధం కొన సాగిస్తుందని, తమ అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్న భర్త నాకా అడ్డు తొలగించాలంటూ ప్రియున్ని కోరింది. కాగా సోమవారం అర్ధరాత్రి సుమారు 11గంటల సమయంలో భార్య ప్రియుడు ఇరువు కలిసినాకా గొంతుకు వైర్‌తో బిగించి హత్య చేశారు. అనారోగ్యంతో చనిపోయినట్లు నమ్మించే ప్రయత్నం చేసినప్పటికీ, గొంతు చుట్టు కమిలిపోయి ఉండడంతో హత్య చేసినట్లుగా గుర్తించిన మొదటి భార్య కుమారుడు లావూరి నెహ్రూ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఇరుగు రవికుమార్ తెలిపారు.

## ప్రమాదవశాత్తు గడ్డి కట్టలు దగ్ధం : అర్థిక సహాయం అందజేత

*మిర్యాలగూడ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండలం చింతపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని బుడ్డతండాకు చెందిన భాణోతు సైదానాయక్ గడ్డి కట్టలుప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో దాదాపు 700 గడ్డికట్టలు దగ్ధమై బుడిదైంది. తీవ్రంగా నష్టపోయినరైతుకు భాణోతు కృష్ణనాయక్ తన వంతుగా రూ.5వేలను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ధీరావత్ స్కైలాబ్‌నాయక్ చేతులమీదుగాఅర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందించేందుకు కృషిచేస్తానన్నారు. అయన వెంట గోపనాయక్, లావూరి శ్రీను, అజ్మీరా బన్య, హుస్సేన్‌నాయక్, రాజశేఖర్, మంగ్యానాయక్, కిషన్‌నాయక్, పున్నానాయక్, లచ్చిరాంనాయక్, రమావత్ రోహిత్‌రాథోడ్‌లున్నారు.

## సత్తా చాటిన గురుకుల విద్యార్థులు

*చౌటుప్పల్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త*



చౌటుప్పల్‌లోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినీలు ఎస్సెస్సీ 2023-24 వార్షిక ఫలితాల్లో సత్తా చాటారు. పాఠశాలకు చెందిన 71 మంది విద్యార్దులు పరీక్షలు వ్రాయగా, నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ సరోజమ్మ తెలిపారు. ఇందులో కె.మైథిలి, పి.సృందనలు 10 జిపిఎ సాధించగా, జి.పూజ, బి.ప్రసన్న, ఎం.గీతిక, పి.శ్రావ్యలు 9.8 జిపిఎలు సాధిచారు. ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థినీలను ప్రిన్సిపల్ సరోజమ్మ అభినందించారు.




# మండలంలో 97.98 శాతం ఉత్తీర్ణత

**-7 పాఠశాలల్లో నూరు శాతం ఉత్తీర్ణత**

**-10 జీపీఏ సాధించిన గురుకుల బాలికలు**

*నడిగూడెం, ఏప్రిల్30, ప్రభాతవార్త :*

మండలంలో పదవ తరగతి వార్షిక పరీక్షా ఫలితాల్లో 97.98 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖాధికారి సలీంషరీఫ్ తెలిపారు. 315 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా... 308 మంది ఉత్తీర్ణులు అయినట్లు తెలిపారు. సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, సిరిపురం, రామాపురం ఉన్నత పాఠశాలలు, నడిగూడెం బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో, రత్నవరం, ఉన్నత పాఠశాల విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించినట్లు తెలిపారు. నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల, గురుకుల పాఠశాలలో జీ.శ్రీలక్ష్మి, జీ.రేవతి బాలికలు టెన్ జీపీఏ సాధించినట్లు తెలిపారు. విద్యార్థులను ఎంఈవో సలీంషరీఫ్, ప్రిన్సిపల్ ధనవిజయలక్ష్మి, ఉపాధ్యాయులు అభినందించారు. చదువులో మరింత రాణించి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కాగిత రామచంద్రాపురం ఉన్నత పాఠశాలలో 91 శాతం తెల్లబెల్లి ఉన్నత పాఠశాలలో 96.29 శాతం, వల్లాపురం ఉన్నత పాఠశాలలో 91 శాతం, కరివిరాల మోడల్ స్కూల్లో 92.06 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. గత సంవత్సరాని కంటే ఈ సంవత్సరం మెరుగైన ఫలితాలు సాధించినట్లు ఎంఈవో సలీంషరీఫ్ తెలిపారు.





## బిఆర్ఎస్ నాయకుల వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్

*చిలుకూరు, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :*

నడిగూడెం మండలంలో జరిగిన బిఆర్ఎస్ పార్టీ సభలో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యలు చేసిన అనుచిత వ్యాఖ్యలను చిలుకూరు మండల పార్టీ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కీతా వెంకటేశ్వర్లు, మండల పార్టీ కార్యదర్శి పిండ్రాతి హనుంతరావులు మాట్లాడుతూ నియోజకవర్గ డెవలప్మెంట్ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పద్మావతిరెడ్డి సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న వారిపై అనుచిత వ్యాఖ్యలు చేయడంసరాకాదన్నారు. ఈ




కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ ఎడవెల్లి పుల్లారావు, జెడ్పిటిసి శిరీష నాగేంద్రబాబు, ఎంపిపి బిడ్డ ప్రశాంతి కోటయ్య, బజ్జూరి వెంకటరెడ్డి, యూత్ అధ్యక్షులు విజయ్‌బాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## విధులను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తే గుర్తింపు

*నడిగూడెం, ఏప్రిల్30, ప్రభాతవార్త :*

స్థానిక వ్యవసాయ పరపతి సహకార సంఘంలో నాలుగవ తరగతి ఉద్యోగిగా పనిచేస్తూ పదవి విరమణ పొందిన కిన్నెరసాయిబాబాకు మంగళవారం కార్యాలయంలో వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకవర్గం, ప్రజాప్రతినిధులు, కుటుంబసభ్యులు, బంధువులు ఆయనను ఘనంగా సన్మానించారు. సింగిల్‌విండో చైర్మన్ కొల్లు రామారావు మాట్లాడుతూ .. విధులను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తే గుర్తింపు లభిస్తుందని అన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి సాయిబాబా చేసిన కృషి ఎనలేనిదని అన్నారు. సర్వీసు కాలంలో సహకరించిన వారందరికి సన్మాన గ్రహీత సాయిబాబా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుకూరు వెంకటరెడ్డి, సింగిల్‌విండో ఉపాధ్యక్షుడు రాములు, మాజీ జడ్పీటీసీ కిన్నెర నాగయ్య, డైరెక్టర్లు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో

*నడిగూడెం, ఏప్రిల్30, ప్రభాతవార్త :*



మండల కేంద్రమైన నడిగూడెంలో మంగళవారం పోలింగ్ కేంద్రాలను కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ పరిశీలించారు. 287, 288, 289 పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. సౌకర్యాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచినీరు విద్యుత్ సౌకర్యం కల్పించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హేమమాలిని, ఎంపీడీవో సయ్యద్ఇమామ్, ఎంపీవో దుర్గాప్రసాద్, సుకేష్, తదితరులు పాల్గొన్నారు.

# అమలు కాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి



-కటికం సత్తయ్యగౌడ్

**మునగాల, ప్రభాతవార్త :** గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలకు అమలు కానీ ఆరు గ్యారెంటీ హామీలను ఇచ్చి అదికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి ప్రజలను నమ్మించి అధికారం చేపట్టి తెలంగాణ ప్రజలను నయవంచన చేసిన కాంగ్రెస్ పార్టీకి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల పరిశీలకుడు కటికం సత్తయ్యగౌడ్ ప్రజలను కోరారు. మంగళవారం బీఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ .. కాంగ్రెస్ పార్టీ ఆచరణ సాధ్యం కానీ హామీల ఇచ్చి 100 రోజుల్లో అమలు చేస్తామని ప్రజలను మభ్యపెట్టి నయవంచన చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నేటికి ఏ ఒక్క గ్యారెంటీ పథకం అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని అన్నారు. నేటికి రైతులకు రైతుబంధు, కరెంటు, మంచినీళ్ల అందక ఇబ్బందులు పడుతున్నారని, సాగర్ ఎడమ కాలువ ద్వారా నీళ్లు పోతున్నా ఈ నల్గొండ పార్లమెంట్ పరిధిలో ఉన్న ఇద్దరు మంత్రులు ఈ జిల్లా వాసులకు త్రాగునీరు అందించలేని అసమర్ధ మంత్రులు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఏ ముఖం పెట్టుకుని ప్రజలను ఓట్లు ప్రశ్నించారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ మోసాన్ని గ్రహించి ఎన్నికల్లో తెలంగాణకు శ్రీరామరక్ష అయిన బీఆర్ఎస్ పారసఈటని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిదంగా మే4వ తేదీన కోదాడలో జరిగే రోడ్ షో కార్యక్రమానికి బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుంకరి అజయ్‌కుమార్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తొగరు సీతారాములు, మండల కార్యదర్శి ఎలక వెంకటరెడ్డి, కోలా ఉపేందర్‌రావు, ఉదుం కృష్ణ, నాగిరెడ్డి, ఎల్‌పీ రామయ్య, గన్నా నరసింహారావు, బుషి వెంకన్న, ప్రతాపరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిక

*నడిగూడెం, ఏప్రిల్30, ప్రభాతవార్త :*



మండలంలోని వల్లాపురం, సిరిపురం గ్రామాలలో వివిధ పార్టీలకు చెందిన పలువురు కార్యకర్తలు పాపయ్య ఆధ్వర్యంలో మంగళవారం బీజేపీలో చేరారు. కోదాడ అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిట్టయ్య, కోదాడ మండల పార్టీ అధ్యక్షుడు దేవరశెట్టి సత్యనారాయణ, అనంతగిరి మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డిలు, వారికి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అన్నారు. 5 కిలోల ఉచిత రేషన్ బియ్యం అందిస్తున్న ఘనత బీజేపీకు దక్కుతుందని అన్నారు. ఇంటింటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రచారం చేసి లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సైదిరెడ్డి, గురువయ్య, వీరబాబు, నాగమణి, బాలకృష్ణ, వీరేంద్రవర్మ, తదితరులు పాల్గొన్నారు.

## పదవతరగతి పరిక్ష ఫలితాలలో రాణించిన విద్యార్థులు

*చిలుకూరు, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :*



మంగళవారం 11 గంటలకు వెలువడ్డ పదవ తరగతి పరిక్ష ఫలితాలలో చిలుకూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థి ముక్కా లక్ష్మీనారాయణ కుమారుడు ముక్కా చరణ్ 9.5 గ్రేడ్ సాధించి మండల టాపర్‌గా నిలిచాడు. అదే విదంగా హైస్కూల్ విద్యార్థులు 9,3. 9,2. 9,0 విద్యార్థులు ర్యాంకులు సాధించినట్లు ప్రాధానోపా ధ్యాయులు కరుణాకర్‌రావు తెలిపారు.94 మంది విద్యార్థి విద్యార్థునులు పదవతరగతి పరిక్షలకు హాజరు కాగా 90 మంది విద్యార్థులు పాసైనట్లు ఆయన తెలిపారు. కృషి పట్టుదల తల్లి దండ్రుల మరియు ఆద్యాపకుల ప్రోత్సాహంతో రాబోవు రోజుల్లో ఉజ్వల భవిష్యత్ ఉండాలని గ్రామస్తులు పలువురు విద్యార్థులను అభినందించారు.

## 100 శాతం ఫలితాలు సాధించిన ఆరు స్కూలు

*అనంతగిరి ప్రభాతవార్త:*



ఏప్రిల్ 30న ప్రకటించిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో అనంతగిరి మండలంలో ఉన్న ఎనిమిది స్కూల్‌లో ఆరు స్కూల్స్ 100 శాతం ఫలితాలు సాధించినట్లు ఎంఈఓ సలీం షరీఫ్ తెలిపారు. మండలంలోని బీసీ వెల్ఫేర్, జెడ్పిహెచ్ఎస్ అమీనాబాద్, జడ్పీ హెచ్ఎస్ అనంతగిరి, జడ్పీహెచ్ఎస్ గొండ్రియాల, జడ్పీహెచ్ఎస్ సింగారం స్కూలులు 100శాతం ఫలితాలను సాధించినట్లు, జీడ్పీహెచ్ఎస్ పాలవరం 88 శాతం, జడ్పీహెచ్ఎస్ శాంతినగర్ 93.1శాతం ఫలితాలు సాధించినట్లు, మండల వ్యాప్తంగా 97.4 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ తెలిపారు. మంచి ఫలితాలు సాధించిన పాఠశాల విద్యార్థులకు, ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు ఎంఈఓ అభినందనలు తెలిపారు.

# సుదర్శన క్రియతో మానసిక, శారీరక ఒత్తిడి దూరం

*చిట్యాల రూరల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:*

సుదర్శన క్రియను ప్రతినిత్యం సాధన చేయడం వల్ల మనలోని మానసిక, శారీరక ఒత్తిడిని దూరం చేసుకొని ఉల్లాసమైన జీవితాన్ని పొందవచ్చని ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్ రాష్ట్ర కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు గురూజీ, గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుతానత అమిత్‌రెడ్డి పేర్కొన్నారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ అమిత్‌రెడ్డి సహకారంతో ఆర్ట్ ఆఫ్ లివింగ్ కో ఆర్డినేటర్ పల్లపు బుద్దుడు ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన హ్యాపీనెస్, సుదర్శన క్రియ యోగా మెడిటేషన్ శిక్షణ శిబిరం మంగళవారం ముగిసింది. శ్రీనివాసరావు హాజరైన వారితో సాధన చేయించారు. జీవితంలో మార్పు రావాలంటే అందరూ ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ద్వారా హ్యాపినెస్ సుదర్శన క్రియ సాధనను నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి అమిత్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు గురూజీ అమిత్‌రెడ్డికి శ్శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. రవిశంకర్ గురూజీ చిత్రపటాన్ని జ్ఞాపికగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాకాల దినేష్, జనపాల శ్రీను, కోనేటి యాదగిరి, మాజీ ఎంపిటిసి సభ్యుడు



పోలగోని స్వామి, ఏరుకొండ నరసింహా, బొడ్డు శ్రీను, పాకాల సత్యనారాయణ, చెరుకు సైదులు, పట్ల జనార్ధన్, మర్రి రమేష్, బోయ స్వామి, గంగాపురం వెంకన్న, మేడబోయిన శ్రీను, చెరుకు వెంకన్న, కురుపాటి లింగయ్య , బెలిజ దిలీప్, పల్లపు రాకేష్, పల్లపు సాయి, వెంకన్న, నరేష్, శంకరయ్య, గోపాల్, నరసింహా, మల్లేష్, యాదయ్య, రాము, జానయ్య, తదితరులు పాల్గొన్నారు.




## 10వ తరగతి ఫలితాలలో ది మాస్టర్ స్కూల్ విజయబేరి

*నల్లగొండ అర్బన్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:*



నల్లగొండ పట్టణంలోని హైదరాబాదు రోడ్డులో గల స్థానిక రాఘవేంద్ర కాలనీ ది మాస్టర్స్ హైస్కూల్ విద్యార్థులు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో విజయ దుందుభి మోగించిచి చరిత్రను తిరగరాశారు. ఫలితాలలో కె. చక్రవంశీ 10/10 జిపిఏ సాందధించగా, 9.8 జిపిఏలనును కే. నాగరాజు, ఈ సాత్విక 9.7 జిపిఏలను సాదించగా 9.0 అంతకు మంది మంది విద్యార్థులు సాధించారు. ఉత్తమ ఫలితాలను సాదించిన విద్యార్థులను పాఠశాల ప్రెసిడెంట్ పి.జాన్ రెడ్డి, కరస్పాండెంట్, ఎండి. ఫయాజ్, వైస్ ప్రెసిడెంట్ ప్ర ఏ. వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ ప్రభాకర్‌లు అభినందించారు. అదేవిధంగా ఉత్తకు ఫలితాలకు కృష్ణా చేసిన పాఠశాల ఉపాధ్యాయున్ని తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన వివేకానందా స్కూల్ విద్యార్దులు

*రామన్నపేట, ఎప్రిల్30 ప్రభాతవార్త*

తెలంగాణ వ్యాప్తంగా మంగళవారం వెలువడిన పదవతరగతి పరీక్షా ఫలితాల్లో పట్టణంలోని వివేకానందా డివైన్ మోడల్ స్కూల్ విద్యార్దులు అత్యుత్తమ ప్రతిభను కనబర్చారు. పాఠశాలలోని 7గురు విద్యార్దులు 9.8 జి.పి.ఎ సాధించగా మరో నలుగురు విద్యార్దులు 9.7 జి.పి.ఎ సాధించి మండలంలోనే ఉత్తమ ప్రతిభను కనబర్చారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్దులును పాఠశాల యాజమాన్యంతో పాటు మల్లేష్, అస్మా, శ్రీనివాస్, స్వామి, లింగస్వామి, సులక్షణ, నాగరాజు,ముత్యాలు, సంతోష్, శాంతి, సునీత, సుధారాణి, అశ్వినిలు అభినందించారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన కృష్ణవేణి విద్యార్దులు

*రామన్నపేట, ఎప్రిల్30 ప్రభాతవార్త*





మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలేంట్ స్కూల్ విద్యార్దులు మంగళవారం వెలువడిన పదవతరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. వి.శివారెడ్డి (9.8) గ్రేడ్ సాధించగా వి.హంసిక (9.7) గ్రేడ్ సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచారు. పాఠశాలలో చదివిన 14 మంది విదా ్యర్దులు 9.0 పైగా గ్రేడ్ సాధించినట్లు పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరెందర్‌రెడ్డి, ప్రిన్స్‌పాల్ జె.వి.ఎస్ మణిలు ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

## కన్నుల పండువగ కంఠమహేశ్వర స్వామి కళ్యాణోత్సవం

*చిట్యాల, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:*



చిట్యాల పట్టణంలో శ్రీ సురమాంబా కంఠమహేశ్వర స్వామి వార్షికోత్సవం సందర్భంగా స్వామివారి కళ్యాణోత్సవాన్ని కనుల పండుగ ఘనంగా నిర్వహించారు. అంతకు ముందకు స్వామి అమ్మవార్లకు బోనాలను సమర్పించారు. పండగను విజయవంతం చేసిన, సహకరించిన ప్రతి ఒక్కరికి చిట్యాల మండల గౌడ సంఘం అధ్యక్షుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ సాత్విక్ దంపతులు కృతజ్ఞతలు తెలియజేశారు. సంజయ్ దాస్‌గౌడ్ దంపతులు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ గౌడ్ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు మారగోని రమేష్‌గౌడ్,పబ్బతి సత్యనారాయణ గౌడ్, ఉయ్యాల మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గజమాలతో నాయకులకు సత్కారం

*చిట్యాల, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:*



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో చిట్యాలలో అమ్మవారి గుడి సెంటర్ వద్ద నిర్వహించిన సభకు ముఖ్య అతిధిగా మునుగోడు శాసన సభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంలకు గజమాలతో పార్టీ ఎస్సీ విభాగం జిల్లా కన్వీనర్ బోడ స్వామి గజమాలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, కాంగ్రెస్ టౌన్ ప్రసిడెంట్ జడల చిన్న మల్లయ్య, బోడ శ్రీనివాస్, పోకల యేసు, దేశపాక రాజేష్, చిట్యాల కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్‌లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పదిలో న్యూస్ స్కూల్ ఉత్తమ ఫలితాలు: పాఠశాల చైర్మన్ గంట్ల అనంతరెడ్డి

*నల్లగొండ అర్బన్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:*




నల్లగొండ పట్టణంలోని యాటకనారెడ్డి కాలనీలో గల న్యూస్ స్కూల్ విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల చైర్మన్ గంట్ల అనంతరెడ్డి తెలిపారు. పాఠశాలకు చెందిన కే. శరణ్య 10/10 జిపిఏ సాధించింది. అదేవిధంగా పి. దీపిక, బి. కీర్తన, ఎండి. హుస్సేఫ్, ఎస్.లోకేష్‌లు 9.8 జిపిఏ సాధించడంతోపాటు 9.0 జిపిఏ పైన 34 మంది విద్యార్థులు, 8.0 జిపిఏ పైన 30 మంది విద్యార్థులు, 7.0 జిపిఏ పైన ఏడుగురు విద్యార్థులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ గంట్ల అనంతరెడ్డి పాఠశాల ఆడిటోరియంలో అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల స్థాపించిన నాటినుండి నేటి వరకు ఉత్తమ ఫలితాలతో పాటు 100 శాతం రిజల్ట్స్ సాధించడం గొప్ప విషయం అని తెలిపారు. ప్రతి ఇద్దరి విద్యార్థులలో ఒకరు 9.0 జిపిఏ సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గంట్ల అనంతరెడ్డి, ప్రిన్సిపాల్స్ గంట్ల పద్మ, అలుగుబెల్లి తిరుమలరెడ్డి, అలుగుబెల్లి స్పందన, ఫాతిమా, పర్వత రెడ్డి, కార్తీక్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, జ్యోతి, కవిత, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 10వ తనగతి ఫలితాలలో ఏకలవ్య అగ్రస్థానం

*నల్లగొండ అర్బన్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ప్రకటటించిన ఎస్ఎస్‌సి 2023-24 ఫలితాలలో ఏకలవ్య స్కూల్‌కు చెందిన పదహారుగురు విద్యార్థులు 10/10 జిపిఏ సాదధించి అగ్రస్థానంలో నిలిచారు. అదే విధంగా 9.8 జిపిఏ 8 మంది విద్యార్థులు, 9.7 జిపిఏ 15 మంది, 9.5 జిపిఏ 17 మంది, 9.3 జిపిఏ 10 మంది, 9.2 జిపిఏ 15 మంది, 9.0 జినిఏ 12 మంది విద్యార్థులు సాధించి నల్లగొండ పట్టనంలో ఏకలవ్య స్కూల్‌ను అగ్రగామిగా నిలిచింది. ఉత్తమ గ్రేడ్డుల సాధించిన విద్యార్థులను, తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను బోధనేతర సిబ్బందిని పాఠాల చైర్మన్ అలుగుబెల్లి కరుణాకర్ రెడ్డి, మారం శ్రీనివాస్ రెడ్డి అభినందించారు.

## మేడే ఉత్సవాలను జయప్రదం చేయండి

### సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయ్యన్న

*నార్కట్‌పల్లి, ఎప్రిల్ 30 ప్రభాతవార్త*

కార్మిక హక్కుల కోసం పోరాటం చేసి విజయ సూచికగా జరుపుకునే కార్మిక కర్షక కూలీల ఉద్యోగుల పండుగ సందర్భంగా నేడు జరుగనున్న మేడే ఉత్సవాలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయ్యన్న మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.మేడే సందర్భంగా మండల కేంద్రంలో జెండా ఆవిష్కరణ ర్యాలీలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# తమ్ముడి ప్రాణం కోసం అన్నకన్నీటి పర్యంతం

..రోడ్డు ప్రమాదంలో ఛాతి ఎముక విరిగి ఊపిరితిత్తులకు గాయాలు

...ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చావు బతుకులతో పోరాటం

...ఆర్థిక సహాయం కోసం ఎదురు చూపులు

*మునుగోడు,30ఏప్రిల్,ప్రభాతవార్త:*

స్నేహితులతో సరదా విహార యాత్ర ఓ నిరుపేద కుటుంబానికి శాపంగా మారింది. రెక్కాడితేగాని డొక్కాడని కుంటుంబానికి పెద్ద ఆపద వచ్చి పడింది. ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో ఆసుపత్రిపాలైన చావు బతుకులతో పోరాటం చేస్తున్న తమ్ముడి ప్రాణం కోసం అన్న కన్నీటి పర్యంతం కావడం అందరి మనసులను కదిలిస్తుంది... వివరాల్లోకి వెళితే నల్లగొండ జిల్లా మునుగోడు మండలం చీకటిమామిడి గ్రామానికి చెందిన జీడిమడ్ల శివ(20) ఈ నెల 26న స్నేహితులతో కలిసి ఓ పెళ్లి శుభకార్యానికి హాజరై విహార యాత్రకు వెళ్లారు.తిరుగు ప్రయానంలో కారు అదుపుతప్పి చెట్టుకు ఢీ కొనడంతో కాలు విరిగి తలకు తీవ్ర గాయాలు,చాతిలో ఎముకలు విరిగి ఊపిరి తిత్తులకు గాయాలై నల్లగొండలోని ఐకాన్ ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడు.నిరుపేద కుటుంబానికి చెందిన తాపి పనితో జీవనం సాగిస్తున్న తల్లిదండ్రులు చికిత్సకోసం లక్షల రూపాయలు అందించలేని పరిస్థితిలో ఉన్నారు. అన్న డిజె శ్రీకాంత్ గత





కొద్ది నెలల క్రితం నుండి మ్యూజిక్ డైరెక్టర్‌గా రాణిస్తూ తన సంపాదన తమ్ముడి ప్రాణం కోసం ఖర్చు చేశాడు. శక్తి మేరకు అప్పు చేసినా ఇంకా 10లక్షల రూపాయలు అవుతుందని చెప్పడంతో దిక్కు తోచని స్థితిలో కన్నీరుమున్నీరు అవుతున్నాడు.తోబుట్టుడి ప్రాణాలను కాపాడుకోవడం కోసం అన్న పడని పాట్లు లేవు.వైద్యఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం చేసే దాతల కోసం ఎదురు చూపులు చూస్తున్నారు. దాతలు స్పందించి తోచినంత ఆర్థిక సహాయం చేసి తన తమ్ముడి ప్రాణాలను కాపాడాలని వేడుకుంటున్నాడు. ఫోన్ పే,గూగుల్ పే నెంబర్: 7013107686

# పది పరీక్షల్లో బిసి గురుకుల పాఠశాల హవా

..విద్యార్థినిలతే పైచేయి

..ప్రథమ,ద్వితీయ, తృతీయ స్థానాలు కైవసం

...మండలంలో 95.96 ఉత్తీర్ణత







**మునుగోడు,30ఏప్రిల్,ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా నేడు విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మునుగోడు మండలంలోని బసి గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినిలు కె.శ్రీనిధి,జిహెచ్ ప్రణీత,జిహెచ్ నివేదితలు 10 జిపిఏలు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచారు. కె.అశ్వీత,కె.అంజలి 9.8 సాధించి ద్వితీయ స్థానంలో దక్కించుకున్నారు, పలివెల జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు జి.స్పందన,జి.నాని,9.7 జిపి, కొంపెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా విద్యార్థిని బి.భార్గవి 9.7 జిపిఏను సాధించి మండలంలో తృతీయ స్థానాలను సొంతం చేసుకున్నట్లు మండల విద్యాధికారి కూకుట్ల నరసింహ తెలిపారు. మండలంలో 95.96 ఫలితాలు నమోదు అయ్యినట్లు , మండల వ్యాప్తంగా 446 మంది విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచితే 428 మంది విద్యార్థులు పదవ తరగతి ఫలితాలలో మండల ప్రథమ,ద్వితీయ స్థానాలను బిసి గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినిలు కైవసం చేసుకుని పైచేయిగా నిలిచారు.

# చిట్యాల మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పది ఫలితాలు ఇలా

– మండల వ్యాప్తంగా ఇంగ్లీష్ మీడియంలో నేరడ, ఏపూర్ జెడ్పిహెచ్ఎస్‌లు శతశాతం ఉత్తీర్ణత

– తెలుగు మీడియంలో ఎలికట్టె, చిట్యాల జెడ్పిహెచ్ఎస్‌లు శతశాతం ఉత్తీర్ణత

– 81శాతంతో చిట్యాల జెడ్పిహెచ్ఎస్ చివరి స్థానం



కందగట్ల కీర్తన
జడ్పీహెచ్ఎస్, నేరడ
10/10 జీపీఏ



పొట్టబత్తిని ఫణిశ్రీ
జడ్పీహెచ్ఎస్ నేరడ
10/10 జీపీఏ



కొన్నె హన్సిక
జడ్పీహెచ్ఎస్, నేరడ
9.8/10 జీపీఏ

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యాశాఖ అధికారులు మంగళవారం విడుదల చేసిన పదోతరగతి పరీక్ష ఫలితాలలో ఇంగ్లీష్ మీడియంలో చిట్యాల మండల వ్యాప్తంగా జెడ్పి ఉన్నత పాఠశాలల విద్యార్థులు 24 మంది, ఏపూర్ జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులు 15మంది పరీక్షలు రాసి అందరూ ఉత్తీర్ణత సాధించారు. 100శాతం ఉత్తీర్ణత సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది. చిన్నకాపర్తి జెడ్పి పాఠశాలకు చెందిన 34 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 32ఉత్తీర్ణత సాధించగా ఇరువురు ఫెయిలయ్యారు. 94శాతం ఉత్తీర్ణత సాధించి మండల స్థాయిలో రెండో స్థానంలో నిలిచారు. పెద్దకాపర్తి జెడ్పి ఉన్నత పాఠశాలలో 39మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 36 మంది పాసవ్వగా, ముగ్గురు ఫెయిలయ్యారు. 92శాతంతో మండలంలో మూడో స్థానంలో నిలిచారు. వెలిమినేడు జెడ్పి ఉన్నత పాఠశాలకు చెందిన 64 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 58 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా ఆరుగురు అణుత్తీర్ణులయ్యారు. 91శాతం ఉత్తీర్ణత సాధించి నాలుగో స్థానంలో నిలిచారు. గుండ్రాంపల్లి జెడ్పి పాఠశాలకు చెందిన 34 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 30 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా, నలుగురు విద్యార్థులు అణుత్తీర్ణులయ్యారు. 88శాతం సాధించి ఐదోస్థానంలో నిలిచారు. ఉరుమడ్ల జెడ్పి పాఠశాలకు చెందిన 27 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 23 మంది ఉత్తీర్ణత సాధించగా, నలుగురు ఫెయిలయ్యారు. 85శాతం సాధించి ఆరో స్థానంలో నిలిచారు. వట్టిమర్తి జెడ్పి ఉన్నత పాఠశాలకు చెందిన 24 మంది విద్యార్థులకు గాను 20 మంది ఉత్తీర్ణత సాధించగా, నలుగురు ఫెయిలయ్యారు. 83శాతం ఉత్తీర్ణత సాధించి ఏడో స్థానంలో నిలిచారు. చిట్యాల జెడ్పి పాఠశాలకు చెందిన 32 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 26 మంది ఉత్తీర్ణత సాధించగా, ఆరుగురు అణుత్తీర్ణులయ్యారు. 81శాతం ఉత్తీర్ణత సాధించి ఎనిమిదో స్థానంలో నిలిచారు. ఇంగ్లీష్ మీడియంలో మొత్తం 293 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 264 మంది పాస్ కాగా 29 మంది ఫెయిలయ్యారు. 90.10 శాతం ఉత్తీర్ణత సాధించారు.

### తెలుగు మీడియంలో 97.05 శాతం ఉత్తీర్ణత

మండలంలోని ఎలికట్టె జెడ్పి ఉన్నత పాఠశాలలో ముగ్గురు విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా ముగ్గురు పాసయ్యారు. అలాగే చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని జెడ్పి పాఠశాలలో తెలుగు మీడియంలో ఆరుగురు విద్యార్థులు పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణత సాధించారు. ఈరెండు పాఠశాలలు 100శాతం ఉత్తీర్ణత సాధించి తెలుగు మీడియంలో మొదటిస్థానం సాధించారు. చిట్యాల జెడ్పి పాఠశాలకు చెందిన శ్రీ విద్య 9.0 జిపిఏ సాదించి ప్రథమ స్థానంలో నిలిచింది. వనిపాకల జెడ్పి ఉన్నత పాఠశాల తెలుగు మీడియంలో 25 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 96శాతం ఉత్తీర్ణత సాధించి రెండో స్థానంలో నిలిచారు. తెలుగు మీడియంలో 97.05 శాతం ఉత్తీర్ణత సాధించారు.

# పదిలో టాపర్‌గా నిల్చిన విద్యార్థనీలను సన్మానించిన ఎమ్మెల్యే కుంభం

*బీబీనగర్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త*



బీబీనగర్ మండల వ్యాప్తంగా ప్రభ్వు పాఠశాలల్లో 10వ తరగతి ఫలితాల్లో కొండమడుగు జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. మహ్మద్ శయనాస్, చిక్క నిహారిక ప్రథమ ద్వితీయ స్థానాల్లో నిలిచారు. ప్రతిభ కనపర్చిన విద్యార్థినీలను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో మరింత కష్టపడి ఉన్నత ఫలితాలను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోళి పింగల్‌రెడ్డి, దండెం ప్రభాకర్, తూపెల్లి కొండల్‌రెడ్డి, గుండ్లా రమేష్, మహ్మద్ జహాంగీర్ తదితరులున్నారు.

# ఆపదలో ఉన్నవారికి ఆపన్నహస్తం

### మానవత్వం చాటిన మహానాయకుడు

**నార్కట్‌పల్లి, ఎప్రిల్ 30 ప్రభాతవార్త** ఆపదలో ఉన్నవారికి నేనున్నాని ముందుండి ఆపన్నహస్తాన్ని అందించే మహానాయకుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర రోడ్డు భవనాల సినిమాటోగ్రఫి మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మరోమారు తమ మానవత్వాన్ని చాటుకున్నారు.సోమవారం మండంలోని యల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఎండి.జానిమియా ఓసిటిఎల్‌లో తన విధులు ముగించుకుని ఇంటికి వెళుతున్న సమయంలో దురదృష్టవశాత్తు కారుప్రమాదానికి గురై మతిచెందిన విషయం తెలుసుకున్న జననేత పేదల పెన్నిధి వెంటనే స్పందించారు.జానిమియా మృతి పట్ల సంతాపాన్ని తెలుపుతూ స్థానిక నాయకులు మాజి ఉపసర్పంచ్ వడ్డె భూపాల్‌రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చిక్కుళ్ళ శివ మరియు ఇతర నాయకుల ద్వారా లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని వారికి అందజేశారు.అంతేకాకుండా వారి కుమారుల పై చదువులకు కూడా ఆర్థిక సహాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు.ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేసిన వారిలో గ్రామ శాఖ అధ్యక్షుడు రేగట్టె సతీష్, వార్డు సభ్యులు ఏలేందుక కిట్టు,నాయకులు మధు, సూర అంజి, చిక్కుళ్ళ సతీష్, వెంకట్ రెడ్డి, శ్రీను, చందు, సిసింద్రీ, బోయపల్లి మహేశ్, అశోక్, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొని జానిమియా మృతి పట్ల తమ ప్రగాఢ సానుభూతిని తెలిపి ఆయన కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.



# ప్రభుత్వ పాఠశాలలో పదవతరగతి విద్యార్థుల ప్రభంజనం

*రామన్నపేట, ఎప్రిల్30 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం వెలువడిన పదవతరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్డులు ఉత్తమ ఫలితాలు కనబరిర్చిరారు. రామన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 23 మంది విద్యార్డులు పరీక్ష రాయగా 17మంది ఉత్తీర్ణులైయ్యారు. జిల్లా పరిషత్తు బాలికల పాఠశాలలో 25మంది విద్యార్డునులు పరీక్ష రాయగా 23మంద ఉత్తీర్ణులైయ్యారు ఇ oద్రపాలనగరంలో 22మంది పరీక్షలు రాయగా 20మంది ఉత్తీర్ణులైయ్యారు. ప్రభుత్వ పాఠశాలల్లో మండల వ్యాప్తంగా 287 మంది విద్యార్డులు పదవతరగతి రాయగా 254 మంది ఉత్తీర్ణులైయ్యారు

# రవికుమార్‌కు ఎంజియు గౌరవ డాక్టరేట్

**నార్కట్‌పల్లి, ఎప్రిల్ 30 ప్రభాతవార్త** విద్యార్ధులకు విద్యను బోధిస్తూనే తమ విద్యార్హతను పెంచుకునేందుకు కృషి చేస్తూ తమ ప్రయత్నంలో విజయం సాధించి మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్‌ను అందుకున్నారు హాలియా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిని సపాల్ పరంగి రవికుమార్.ఎంజియు రసాయన



శాస్త్ర అధ్యాపకులు డా॥దోమల రమేశ్ పర్యవేక్షణలో సింథసిస్ బయోలాజికల్ యాక్టివిటీ అండ్ డాకింగ్ స్టడీస్ ఆఫ్ 1,,3,4 ఆక్స డయాజోల్-2 ఎమీన్ ఆప్ 1,8 -నాప్తా రెడీన్, సాఫ్తాలీన్ ఆండ్ బెంజీన్ డెరివేటివ్స్ అంశంపై పరిశోధన చేసినందుకు ఆను పరంగ ఇరవికుమార్ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు.తన పరిశోధన గ్రంధాన్ని ఎప్రిల్ 24న సీనియర్ అధ్యాపకులు మరియు అధికారుల సమక్షంలో సమర్పించి తన పరిశోధన ప్రధాన అంశాలను వివరించారు.కాంపౌండ్ యాంటీ ఫంగల్ యాంటీ బ్యాక్టీరియల్‌గా ఉపయోగించవచ్చునని, మరి కొంత ప్రయోగంతో డ్రగ్‌గా రూపొందించి ఫార్మా రంగానికి అందిచవచ్చునని తెలిపారు.తన పరిశోధనను పూర్తి చేసేందుకు సహకరించిన ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య అఉవాల రవి, సూపర్‌వైజర్ డా॥దోమల రమేశ్‌కు కతజ్ఞతలు తెలిపారు.డాక్టరేట్ పట్టాను అందుకోవడం పట్ల ఎంజియు అధ్యాపకులు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న జహంగీర్‌ని గెలిపించాలి



**చిట్యాల, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:**

ఎలాంటి వ్యాపారాలు లేని గత 30 సంవత్సరాల నుండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న భువనగిరి పార్లమెంట్ సిపిఐఎం అభ్యర్థి మహమ్మద్ జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఐఎం కేంద్ర కమిటి సభ్యులు చెరుపల్లి సీతారాములు ప్రజలకు పిలుపునిచ్చారు. చిట్యాల పట్టణంలోని స్థానిక మేకల లింగయ్య భవనంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని మార్చకుండా ఆర్‌ఎస్‌ఎస్ విధానాలను అమలు చేయడం కాదని గుర్తించిన బిజెపి ప్రభుత్వం రానున్న ఎన్నికల్లో అధికారం లోకి రాగానే రాజ్యాంగాన్ని మారుస్తారని అన్నారు. బిజెపి ప్రభుత్వం గతంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మరచి కేవలం కులాలు, మతాల రాజకీయాలు చేస్తున్నారే తప్ప ప్రజా సమస్యలను పరిష్కరిస్తలేరని అన్నారు. సిపిఎం అభ్యర్థి జహంగీర్ తండ్రి హోటల్ నడుపుకుంటూ కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా కొనసాగారన్నారు. గత 30 సంవత్సరాలుగా ప్రజా ఉద్యమంలో ఉండి అనునిత్యం ప్రజాసేవకే అంకితమై ఉన్నటువంటి జహంగీర్‌ను ప్రజలు ఆదరించి ఓట్లు వేయాలని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజన, పార్టీ మండల నాయకులు శీలా రాజయ్య, బొబ్బలి సుధాకర్‌రెడ్డి, లడే రాములు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలి




**చిట్యాల, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:**

భువనగిరి పార్లమెంట్ పరిధిలోని చిట్యాల మున్సిపల్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ పార్టీ రోడ్ షోలో మునుగోడు ఎమ్మెల్యే, భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఎంపి అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, శాసనమండలి మాజీచైర్మన్ నేతి విద్యాసాగర్, దుబ్బాక నరసింహారెడ్డి, గుత్తాఅమిత్‌రెడ్డి నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణరాష్ట్రం సాధించుకున్న తర్వాత మనకు దకానకల్సిన నీళ్ల నిధులు నియామక ఏమి కూడా దక్కకపోవడమే కాక తొమ్మిది లక్షల కోట్ల అప్పు చేసి పెట్టాడు. కెసిఆర్ అని విమర్శించారు. 9లక్షల కోట్లను సరైన పద్ధతిలో ఖర్చుపెట్టి ఉంటే రైతులకు నీటి సమస్య కరెంటు సమస్య ఉండేది కాదనీ అన్నారు. మునుగోడు ఎమ్మెల్యే భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాలలో నకిరేకల్ నియోజకవర్గం నుండి చామల కిరణ్‌కుమార్‌కు అత్యధిక మెజార్టీ ఇచ్చి గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్‌పార్టీ ఇచ్చినహామీలను ఖచ్చితంగా నెరవేరుస్తామన్నారు. ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ ఆగస్టు 15లోపు రైతు రుణమాఫీ ఖచ్చితంగా చేస్తామన్నారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలోనే నకిరేకల్ నియోజకవర్గ నుండి అధిక మెజార్టీ ఇవ్వాలన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి, గుడిపాటి లక్ష్మీనరసింహ, జడల చిన్న మల్లయ్యయాదవ్, కందిమల్ల శిశుపాల్‌రెడ్డి, కాటం వెంకటేశం, తదితరులు ఉన్నారు.

# కొమ్మాయిగూడెంలో ప్రచారం చేస్తున్న నాయకులు

**రామన్నపేట, ఎప్రిల్30 ప్రభాతవార్త**

ఎంపి అభ్యర్దిగా చామల కిరణ్‌కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ రామన్నపేటలో కొమ్మాయిగుడెంలో మంగళవారం కాంగ్రెస్ నాయకులు వెర్వేరుగా ప్రచారం నిర్వహించారు.కొమ్మాయిగుడెంలో ఎంపిటిసి హర్షిని చంద్రశేఖర్ రామన్నపేటలో పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు ఎండి జమీరుద్దీన్ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఆరు గ్యారెంటీలను త్వరలో అమలు చేస్తున్నట్లు ఉపాది హామి కూలీలకు 400 రూపాయల చొప్పున ఇస్తున్నట్లు స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించినట్లు ఈ సందర్బంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అద్యక్షుడు మహమ్మద్ జమీరుద్దీన్, మాజి మెజర్ గ్రామపంచాయతి సర్పంచ్ శిరీష పృద్విరాజ్,



ఎంపిటిసి సభ్యులు మహమ్మద్ రెహాన్,సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ,మహమ్మద్ నాసర్,సాల్వేరు లింగం, గ్రామ శాఖ అద్యక్షుడు మోట మారయ్య,మండల మువజన కాంగ్రెస్ అద్యక్షులు గురజాల మహేష్ రెడ్డి, మాజి ఉప సర్పంచ్ కోనూరు కృష్ణ,బండ నర్సిరెడ్డి, గోవగోని శ్రీనివాస్,కల్లూరి శివ తదితరులు పాల్గొన్నారు.




# పలువురి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే వీరేశం

**నకిరేకల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:**



ఇటీవల అనారోగ్యంతో మరణించిన నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డుకి చెందిన బోదసు నర్సింహ, పోడుగు లక్ష్మయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతు ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నకిరేకల్ మున్సిపాలిటీ పరిదిధిలోని 1వ వార్డుకి చెందిన రావిరాల లీలవాతిని పరామర్శించి, ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పన్నాల రాఘవంరెడ్డి రాఘవరెడ్డి చెవుగొని శ్రీనివాస్ గౌడ్ రాజు భీక్షం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నర్సింహ్మాచారిని పరామర్శించిన చిరుమర్తి

**నార్కట్‌పల్లి, ఎప్రిల్ 30 ప్రభాతవార్త**



మండలంలోని కొండపాకగూడెం గ్రామానికి చెందిన బైరోజు నర్సింహ్మాచారి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇంటివ్ద విశ్రాంత ఇతీసుకుంటున్న విషయం తెలుసుకున్న నకిరేకల్ మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య మంగళవారం ఆయన నివాసానికి వెళ్ళి ఆయనను పరామర్శించి ఆరోగ్య పిరిస్థతిని అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట జిల్లా గ్రంధాలయ మాజి చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# పది ఫలితాల్లో ప్రభుత్వ విద్యార్థుల ప్రభంజనం

**- 10జీపిఏ సాధించిన నేరడ జెడ్పిహెచ్ఎస్‌కు చెందిన ఇరువురు విద్యార్థినులు**

**- మండలంలో 93.41శాతం ఉత్తీర్ణత**

**- ఈ ఏడాది బాలికలదే పై చేయి**

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యాశాఖ అధికారులు మంగళవారం విడుదల చేసిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో చిట్యాల మండలంలో 93.41 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మండలంలో మొత్తం 11 ప్రభుత్వ, 10 ప్రైవేట్ పాఠశాలల్లో ఇంగ్లీష్, తెలుగు మీడియాలలో మొత్తం 501 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో 468 మంది ఉత్తీర్ణులు కాగా, 33 మంది విద్యార్థులు అణుత్తీర్ణులయ్యారని మండల విధ్యాధికారి కూకుట్ల నర్సింహ తెలిపారు. ఇందులో ఇంగ్లీష్ మీడియంలో 467 మంది విద్యార్థులకు 435 మంది ఉత్తీర్ణులు కాగా 32 మంది అణుత్తీర్ణులయ్యారు. మండల వ్యాప్తంగా ఇంగ్లీష్ మీడియంలో 93.14శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే తెలుగు మీడియంలో 34 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 33 మంది ఉత్తీర్ణులు కాగా ఒక్కరు అణుత్తీర్ణులయ్యారు. తెలుగు మీడియంలో 97.05శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన వివరించారు. మండలంలోని నేరడ, ఏపూర్ గ్రామాల్లోని జెడ్పి ఉన్నత పాఠశాలలు, ఉరుమడ్లలోని ప్రగతి హైస్కూల్, చిట్యాల పట్టణంలోని గ్రీన్‌గ్రోవ్, సెంట్ మేరీ, ఠాగూర్ హైస్కూల్‌లు ఇంగ్లీష్ మీడియంలో 100శాతం ఉత్తీర్ణత సాధించారు. తెలుగు మీడియంలో చిట్యాల, ఎలికట్టె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు100 శాతం ఉత్తీర్ణత సాధించారు.

**మండలంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు...**

నేరడ జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులకు కందగట్ల కీర్తన, పొట్టబత్తిని ఫణిశ్రీ 10జిపిఏ సాధించి రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిచారు. అదే పాఠశాలకు చెందిన కొన్నె హన్సిక, చిట్యాల లొయోల హైస్కూల్‌కు చెందిన వి. రాంచరణ్‌లు 9.8 జీపిఏ సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. చిన్నకాపర్తి, ఏపూర్ జెడ్పి ఉన్నత పాఠశాలకు చెందిన మెట్టు హర్షవర్ధన్, ఎస్. ధనుష్ చిట్యాలలోని ఠాగూర్ హైస్కూల్‌కు చెందిన పెద్ది సరయు, గ్రీన్ గ్రోవ్ హైస్కూల్‌కు చెందిన జీ. శ్రీనికారెడ్డిలు 9.7 జీపిఏ సాధించి తృతీయ సాథనంలో నిలిచారు. గుండ్రాంపల్లి జెడ్పి ఉన్నత పాఠశాలకు చెందిన జె. మాధవి, జి.లాస్య, ఉరుమడ్ల ప్రగతి హైస్కూల్‌కు చెందిన పి. ఉజ్వల, చిట్యాలలోని న్యూలిటిల్ ఫ్లవర్ పాఠశాలకు చెందిన ఎం.లిఖిత, కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌కు చెందిన జె. వెంకట వరప్రసాద్, సిహెచ్ అంజలి 9.5 జిపిఏ సాధించారు. చిట్యాలలోని సేంట్ మేరీ పాఠశాలకు చెందిన ఎన్.వైష్ణవి, ఉరుమడ్ల జెడ్పి ఉన్నత పాఠశాలకు చెందిన మహేందర్, వెలిమినేడు జెడ్పి ఉన్నత పాఠశాలకు చెందిన మనోజ్ఞాశ్రయాన్‌లు 9.3 జీపిఏ సాధించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయా ఎా ం ్ శా ల ల ప్రధానోపాధ్యాయులు, ఉ పా ధ్యా య ుల ు త ల్లి ద ం డ్ర ుల ు, గ్రామస్తులు, నాయకులు, మిత్రులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



# ఆగష్టు 15లోపు రైతు రుణ మాఫీ చేస్తాం

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

**చండూరు,30ఏప్రిల్,ప్రభాతవార్త:** వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో నాపై నమ్మకంతో కాంగ్రెస్ భువనగిరి అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కిరణ్‌కుమార్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం చండూరులో రోడ్‌షోలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆగష్టు 15లోపు రైతు రుణ మాఫీ చేసి తీరుతామని భరోసా ఇచ్చారు. ఇప్పటికే ఆరు గ్యారెంటీలలో చాలావాటిని అమలు చేశామని, హామీలు అమలు చేయడం లేదని కెసిఆర్ అసత్య ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు.కాంగ్రెస్ పార్టీ గెలిస్తే బడుగు,బలహీన వర్గాల ప్రజల కష్టాలు తీరుతాయన్నారు.సిరిసిల్లకు ధీటుగా మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు.ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధమని తెలిపారు.కులం,మతం పేరుతో ఓట్లు అడిగేవారిపట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. బిజెపి, బిఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందాలు ఉన్నాయని బిఆర్ఎస్‌కు ఓటు వేస్తే బిజెపికి వేసినట్లే అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని పది సంవత్సరాలు దోచుకుని అప్పులపాలు చేసి కెసిఆర్ ఖాళీ చిప్ప అప్పజెప్పారని ఎద్దేవా చేశారు.బిజెపి బిఆర్ఎస్‌లను ఓడించి ప్రజా స్వామ్యాన్ని కాపాడాలని కోరారు. అంతకుముందు పార్లమెంట్ అభ్యర్థి కిరణ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ నాకు ఒక అవకాశం ఇచ్చి గెలిపించాలని ,ఎమ్మెల్యే సహకారంతో ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని ,పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ



కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి పున్న కైలాష్ నేత, సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోరిమి ఓంకారం, పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్‌గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు కోడి గిరిబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, పల్లె వెంకన్నగౌడ్, జిల్లా నాయకులు కావలి ఆంజనేయులు, గండూరి జనార్ధన్, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ కోడి శ్రీనివాసులు, అబ్బనబోయిన లింగయ్య, భూతరాజు ఆంజనేయులు, మాజి సర్పంచ్ కలిమికొండ జనార్ధన్, కేసాని కరుణాకర్‌రెడ్డి, వివిధ గ్రామశాఖ అధ్యక్షులు ,పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌టి టీం చెక్‌పోస్టును తనిఖి చేసిన

### ఎన్నికల జనరల్ అబ్జర్వర్ రాబర్ట్ సింగ్



**మర్రిగూడ,30ఏప్రిల్,ప్రభాతవార్త:** భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మంగళవారం ఎంపి పార్లమెంటరీ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ రాబర్ట్ సింగ్ క్షత్రియ మండలంలోని తిరుగండ్లపల్లి వద్ద ఎస్ఎస్‌టి టీం చెక్‌పోస్టును తనిఖి చేశారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, తనిఖి చేయాలని అక్కడి సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఎర్రగండ్లపల్లిలోని జెడ్పీహెచ్ఎస్ ఎర్రగండ్లపల్లి పోలింగ్ బూత్ 233, 234లను తనిఖి చేసి, అన్ని సౌకర్యాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో చండూరు ఆర్డీవో ,మర్రిగూడ తహసీల్దార్, ఎంపిడివో, ఎలక్షన్ నాయబ్ తహసీల్దార్, డిఈ(పిఆర్),సీనియర్ అసిస్టెంట్ ,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో నెల రోజులపాటు 30,30(ఎ) పోలీసు యాక్ట్ అమలు: జిల్లా ఎస్పీ చందనా దీప్తి



**నల్లగొండ, ప్రభాతవార్త, ప్రతినిధి:** జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని మే 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా 30,30(ఎ) పోలీస్ యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, రానయలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు. అనుమతి లేకుండా ప చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## ధాన్యం కొనుగోలు చేయడం లేదని కలెక్టరేట్ ఎదుట రైతులు ఆందోళన

**భువనగిరి ప్రభాతవార్త:** ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేకుండా తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నారని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ఎదుట మంగళవారం రైతులు ఆందోళన చేపట్టారు. తుకాలు వేయక ఒకవైపు కాంటాలు వేసిన రవాణా సౌకర్యం లేక మరోవైపు రోజుల తరబడి కల్లాల వద్దనే జాగారాలు ఉండాల్సిన దుస్థితి నెలకొన్న తమ గోస తీర్చే నాధుడే కరువయ్యారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ కలెక్టరేట్ ఎదురుగా ధాన్యం రాశులను ఆరబోసి వలిగొండ మండలం రైతుల తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. వలిగొండ మండలంలోని గోకారం, సంగెం వర్కట్ పల్లి గ్రామాలకు చెందిన రైతుల ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ట్రాక్టర్ల ద్వారా రైతులు ధాన్యాన్ని తీసుకువచ్చి కలెక్టరేట్ ఎదురుగా నిరసన వ్యక్తం చేశారు.



## క్షేత్రస్థాయిలోని పనులను పరిశీలిస్తున్న ట్రైనీ కలెక్టర్ల బృందం



**భువనగిరి ప్రభాతవార్త:** క్షేత్రస్థాయిలోని ఉపాధి హామీ పథకం పనులను, గ్రామ పంచాయతీల పర్యవేక్షణలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను ట్రైనీ కలెక్టర్ల బృందం మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. జిల్లాలో జాతీయ ఉపాధి హామీ పనులు, గ్రామపంచాయతీల నిర్వహణపై అవగాహన కోసం జిల్లాకు వచ్చిన ఆరుగురు ట్రైనీ కలెక్టర్ల బృందం మంగళవారం జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగేను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అంతకుముందు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో రెండు వారాల శిక్షణలో భాగంగా ఐఏఎస్ 2022 బ్యాచ్ సంబంధించిన ట్రైనీ కలెక్టర్లు మంగళవారం ఉదయం భువనగిరి మండలం తుక్కాపురం గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం పనితీరును, జరుగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్లు నారాయణ అమిత్, కిరణ్మయి, వికాస్ మహాటో, శారద శుక్లా, ఉమా శంకర్ ప్రసాద్, మయాక్ సింగ్ ఉన్నారు. వారి వెంట జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి ఎం.ఎ.కృష్ణన్, జిల్లా పరిషత్ సీఈఓ శోభారాణి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, డాక్టర్ మర్రి చెన్నారెడ్డి, మానవ వనరుల అభివృద్ధి సంస్థ నోడల్ అధికారి డాక్టర్ పి.శ్రీనివాస్, కోర్స్ ఇంచార్జ్ ఆర్.మాధవి, ఏపిడి శ్యామల తదితరులు పాల్గొన్నారు.



## వెలిశాల చెక్‌పోస్ట్ వద్ద నగదు పట్టివేత



**తిరుమలగిరి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** తిరుమలగిరి మండల సరిహద్దు వెలిశాల చెక్‌పోస్ట్ వద్ద పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద మంగళవారం ఇద్దరి వ్యక్తుల నుండి 1,78,850 రూపాయల నగదును చెక్ పోస్ట్ బృందం పట్టుకున్నారు. ఎన్నికల సందర్భంగా చెక్‌పోస్టు వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా వర్ధమానుకోట గ్రామానికి చెందిన గంట కొమరయ్య టాటా ఏసిలో వరంగల్ మిర్చి యాడు నుండి వెళ్తుండగా 1,78,850 రూపాయలు మరియు వరంగల్ మిర్చి యాడు నుండి వర్ధమానుకోట గ్రామం నాగారం మండలం సూర్యాపేట జిల్లాకు టాటా ఏసీలో వస్తుండగా రూపాయలను ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో ఎస్ఎస్‌టిటీమ్ లీడర్ కొండయ్య మరియు సభ్యులు డబ్బులను స్వాధీనం చేసుకొని ఎఫ్ఎస్‌టి టీం సభునయలకు శ్రీనివాస్‌లకు అప్పగించారు. అని ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. నగదును పట్టుకున్నవారిలో చెక్‌పోస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాలలో స్రవంతి విద్యార్థుల ప్రతిభ

**నల్లగొండ అర్బన్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** పదవ తరగతి స్టేట్ బోర్డు మంగళవారం విడుదల చేసిన పరీక్ష ఫలితాల్లో స్రవంతి స్కూల్ విద్యార్థుల ప్రతిభ కనబరిచారు. జి. నిఖిల 10/10 జిపిఏను సాధించింది. పి. మనీషా, బి. సాయి, వర్ష, జి సాయి శశాంక్‌లు 9.8 జిపిఏ సాధించారు. 9.7 జిపిఏలను వి. మాధవి, ఏ. గాయత్రి, బి. వరుణ్ కుమార్‌లు సాధించారు. మొత్తం 59 మంది విద్యార్థులలో 39 మంది విద్యార్థులు 9 జిపిఏను సొంతం చేసుకున్నారు. అదేవిధంగా ఐఐటి ఫలితాలలో రాష్ట్రస్థాయిలో వందలోపు ర్యాంకులను 70 శాతం ఐదు సార్లు సాధించినట్లు కరస్పాండెంట్ వారాణషి రజినీకాంత్, ప్రిన్సిపల్ ఎస్‌యువి రమణ తెలిపారు.



పాఠశాలలోని ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

# తెలంగాణకు శాశ్వత హీరో కేసిఆర్

**పార్టీ మారేవారితో పరేషాన్ కావద్దు**
**అంతిమంగా గెలిచేది కెసిఆర్**
**మాజి మంత్రి , ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి**

**చండూరు,30ఏప్రిల్,ప్రభాతవార్త:** తెలంగాణకు శాశ్వత హీరో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అని 16 ఎంపి స్థానాలలో గెలుపొందుతామని మాజి మంత్రి , ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. చండూరు మంగళవారం నిర్వహించిన బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందన్నారు.తెలంగాణను బతికించేంది కాళేశ్వరం ప్రాజెక్టు అని ప్రతి పక్ష నాయకులకు తెలియక పోవడం విచారకరం అని కుంగిపోయిన పిల్లర్లకు ఎత్తిపోత పూతలకు సంబందం లేదన్నారు. ఎంపి అభ్యర్థి క్యామ మల్లేష్ మాట్లాడుతూ కార్యకర్తలకు తాను అన్ని వేళలా అండగా ఉంటానన్నారు. భువనగిరిలో బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. కాంగ్రెస్‌లో సుదీర్ఘకాలం పని చేసిన వచ్చానని ,తనకుంటే గొప్ప మంత్రులు నాయకులు ఆ పార్టీలో ఎవరూ లేరన్నారు. మాజి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ పిరాయింపులకు పాల్పడుతున్నవారికి ఎంపి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు.ఈ సమావేశంలో ఆలేరు మాజి ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్‌తో పాటు పలువరు నాయకులు మాట్లాడారు.చండూరు మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపి ఎన్నికల నియోజకవర్గ కోఆర్డినేటర్ , సూర్యాపేట మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటనారాయణ గౌడ్, రాష్ట్ర నాయకురాలు పాల్వాయి



స్రవంతిరెడ్డి, మునగాల నారాయణరావు, గుర్రం వెంకట్‌రెడ్డి,జెడ్పీటిసి కర్నాటి వెంకటేష్, ఎంపిపి అవ్వారి గీత శ్రీనివాస్, డిసిసిబి డైరెక్టర్ కోడి సుష్మ వెంకన్న, కౌన్సిలర్లు అన్నెపర్తి శేఖర్, చిలుకూరి రాధిక శ్రీనివాస్, మంచుకొండ కీర్తి సంజయ్ , చేనేత సహకార సంఘం మాజి అధ్యక్షులు పులిపాటి ప్రసన్న, బిఆర్ఎస్ మండల యువజన అధ్యక్షులు ఉజ్జిని అనిల్ రావు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు కురుపాటి సుదర్శన్, మాజి మండల అధ్యక్షుడు పెద్దగాని వెంకన్న,అధికార ప్రతినిధి బొడ్డు సతీష్, భూతరాజు వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌పార్టీ సోషల్ మీడియా కో- ఆర్డినేటర్‌గా సీత రాహుల్

**చండూరురూరల్, 30ఏప్రిల్, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా పుల్లెంల గ్రామానికి చెందిన సీత రాహుల్ నియమితుల య్యారు. ఈ మేరకు మంగళవారం మునుగోడు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు.తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ,రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ , మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం, మాజి అధ్యక్షుడు కోడి గిరిబాబులకు ధన్యవాదాలు తెలిపారు.



## బీఆర్ఎస్ చండూరు పట్టణ అధ్యక్షుడిగా కొత్తపాటి సతీష్



**చండూరు, 30ఏప్రిల్, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీ చండూరు పట్టణ అధ్యక్షుడిగా కొత్తపాటి సతీష్‌ను నియమిస్తున్నట్లు మాజి మంత్రి ,ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి చండూరులో మంగళవారం జరిగిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ప్రకటించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ బాధ్యతలు అప్పగించడం పట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డితోపాటు పలువురికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

# కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి రోడ్డు షోను విజయవంతం చేయండి

## తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

**తుంగతుర్తి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి రోడ్డు షోను విజయవంతం చేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో మండల స్థాయి సన్నాహాక సమావేశం నిర్వహించారు. అనంతరం అన్నారం ఎంపీటీసీ వంటల కృష్ణ ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉచిత కరెంటు, రూ.500లకే గ్యాస్, ఇందిరమ్మ ఇండ్లు, రెండు లక్షల రుణమాఫీ అందరికి అందుబాటులోకి వస్తుందని, పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ గ్రామాల్లో మండలాల్లో పాత కొత్త నాయకులు ఐకమత్యంతో పనిచేసి కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేసి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో అభివృద్ధి జరగాలంటే భువనగిరి ఎంపీగా చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించవలసిన అవశ్యకత ఉందని అన్నారు. మే 1న ఉదయం 10గంటలకు జరిగే కార్నర్ మీటింగ్, ర్యాలీ కార్యక్రమాన్ని అత్యధిక సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, భువనగిరి పార్లమెంటు ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్



పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు గుడిపాటి నరసయ్య, ఎన్నికల ఇంచార్జి శ్యామల అభిషేక్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, ఎల్సోజి నరేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు తిరుమల ప్రగడ కిషన్‌రావు, మడ్డి కృష్ణమూర్తి, మండల ఉపాధ్యాక్షులు చింతకుంట్ల వెంకన్న, ఓరుగంటి సత్యనారాయణ, పెండెం రామ్మూర్తి, రుద్ర రామచంద్రు, పులి లక్ష్మి, మాజీ సర్పంచ్ నల్లు రామచంద్రరెడ్డి, కటకం వెంకటేశ్వర్లు, దీప్లా నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు పెద్దబోయిన అజయ్‌కుమార్, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు కాసర్ల గణేష్, గంగరాజు యాదవ్, పట్టణ అధ్యక్షులు రాంబాబుయాదవ్, వీరన్నయాదవ్,మల్లేష్, సుధాకర్, సుందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో
# విస్తృతంగా కార్డన్ అండ్ సెర్చ్





**మునగాల, ప్రభాతవార్త :**

మునగాల మండలంలోని కలకోవ గ్రామంలో సూర్యాపేట జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కోదాడ డీఎస్పీ సూచనలతో మునగాల సీఐ ఆధ్వర్యంలో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఇందులో భాగంగా ఎలాంటి పత్రాలు లేని ద్విచక్ర వాహనాలు 21, ఆటోలు 2 స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్‌లో ముగ్గురు ఎస్సైలు, 15 పోలీసు కానిస్టేబుల్‌లు, ఆరుగురు హోమ్‌గార్డ్స్, 10 మంది కేంద్ర బలగాలు పాల్గొన్నారు. సీఐ డీ.రామకృష్ణారెడ్డి, ఎస్సై అంజిరెడ్డి, ఎస్.ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాలలో కోదాడ మండలం జిల్లాలో అగ్రస్థానం

**–651 మంది విద్యార్థులకు 620 మంది విద్యార్థులు ఉత్తీర్ణత**
**–గుడిబండ హై స్కూల్ నుంచి ఇద్దరు బాలికలకు 10/10 జీపీఏ**

**కోదాడ రూరల్, ప్రభాతవార్త :** పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో కోదాడ మండలం 95.24 శాతం ఉత్తీర్ణతతో జిల్లాలో అగ్రస్థానంలో నిలిచిందని కోదాడ ఎంఈవో సలీం షరీఫ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో 15 జిల్లా పరిషత్, ఒకటి ఎయిడెడ్, ఒక ఆశ్రమ, ఒక మైనార్టీ గురుకుల పాఠశాలలు ఉండగా మొత్తం 651 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 620 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. వీరిలో బాలికలు 369 మంది బాలురు 251 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. మండలంలో గుడిబండ హై స్కూల్‌కు చెందిన ఇద్దరు విద్యార్థినిలు జీ.సమత, కే.కల్పన పదికి పది జీపీఏ సాధించి మండలంలో అగ్రస్థానంలో నిలిచినట్లు తెలిపారు. కోదాడ మండలంలో బాలాజీనగర్ తొగర్రాయి, గుడిబండ, బాలికల ఆశ్రమ పాఠశాల, బాలికల మైనార్టీ గురుకుల పాఠశాల నూటికి నూరు శాతం ఫలితాలు సాధించినయని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో కోదాడ పట్టణ పరిధిలోని వెల్‌ఫేర్ ఆశ్రమ బాలికల పాఠశాల విద్యార్థులు 39 మందికి 39 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 100 శాతం ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపల్ పద్మ తెలిపారు. పాఠశాల నుంచి ధారావత్ మమత 9.3 జీపీఏతో పాఠశాల ప్రథమ స్థానంలో బీ.నాగలక్ష్మి, బీ.సంతోషి, 8.8 జీపీఏతో ద్వితీయ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా జిల్లాలోనే అత్యధిక పదవ తరగతి విద్యార్థుల సంఖ్య



137 గల ప్రభుత్వ పాఠశాల కోదాడ బాలుర ఉన్నత పాఠశాల. 137 మందికి గాను 136 మంది పరీక్షకు హాజరు కాగా 123 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మునుపెన్నడూ లేని విధంగా 90.5 ఉత్తీర్ణత సాధించి ప్రతిభను చాటుకుంది. కాగా ఇందులో ఐదుగురు విద్యార్థులు 9 గ్రేట్ పాయింట్ కంటే ఎక్కువగా సాధించగా 9.3 గ్రేట్ పాయింట్ ఇద్దరు విద్యార్థులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులను, ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి సలీంషరీఫ్ అభినందించారు.

# పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## నేడు మేడేను విజయవంతం చేయాలి
## మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

*మిర్యాలగూడ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త*

మిర్యాలగూడ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు కోరారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన పార్టీ సమీక్షా సమావేశంలో అయన పాల్గొని మాట్లాడుతూ స్వప్రయోజనాల కోసమే కొందరు నేతలు పార్టీ మారుతున్నారని,పార్టీని ఎవరూ వీడిన అధైర్యపడవద్దని కార్యకర్తలకు అండగా ఉంటానని పేర్కొన్నారు. నేడు జరిగే మేడేను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రైతుబంధుసమితిఅధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు అన్నభీమోజు నాగార్జునాచారి,ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ, పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, కౌన్సిలర్లు, నాయకులు యడవెల్లి



శ్రీనివాస్‌రెడ్డిసాధినేని శ్రీనివాస్‌రావు, పునాటి లక్ష్మినారాయణ, ఐల వెంకన్నగౌడ్, దుండిగాల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మీని ట్యాంక్‌బండ్ పనులను పరిశీలించిన అధికారులు

*మిర్యాలగూడ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి చెరువుకు జరుగుతున్న మినీట్యాంక్‌బండ్ పనులను మంగళవారం ఐబి డిఇ రంగా జనార్ధన్ పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పనులు దాదాపు పూర్తి కానున్నాయని, ప్రభుత్వ భూమి తమదని ఓ రైతు కోర్టును అశ్రయించడంతో రోడ్డు పని కొంత నిలిచిందన్నారు.అ భూమి ప్రభుత్వానికి సంబంధించిందని రెవిన్యూ అధికారులు తమకు రిపోర్టు



ఇచ్చినప్పటికీ పనులు అడ్డుకుంటున్నాడని అయన పేర్కొన్నారు. త్వరలోనే పనులు పూర్తి చేయిస్తామని తెలిపారు.అయన వెంట ఎఇ విజయలక్ష్మిలున్నారు.

# ఎస్‌ఎస్‌సి ఫలితాలలో 97.35 శాతం ఉత్తీర్ణత

*త్రిపురారం,30ఏప్రిల్,ప్రభాతవార్త:*

మండల పరిధిలోని పలు ప్రభుత్వ, పాఠశాలల్లో మంగళవారం ప్రకటించిన 2023-24 పదవ తరగతి పరీక్షల్లో 97.35శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి ఎం.బాలాజి నాయక్ తెలిపారు.ఈ మేరకు ఫలితాలతో కూడిన ఒక ప్రకటన విడుదల చేశారు. మండలంలోని 5 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు,తెలంగాణ ఆదర్శ పాఠశాల,కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలతోపాటు 3 ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 377మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 367 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా వారిని ఆయన అభినందించారు.

మంగళవారం ప్రకటించిన పదవతరగతి పరీక్ష ఫలితాలలో మండల కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలకు చెందిన 56 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా అందులో వలిశెట్టి నిఖిత,బిట్టు శరణ్య, నాతి సృఝన్ 10/10 జిపిఏ సాధించగా, 9.8 నలుగురు,9.7 జిపిఏ 8మంది,9.5 జిపిఏ ఆరుగురు సాధించినట్లుప్రిన్సిపల్ కందిమళ్ల దామోదర్, కరస్పాండెంట్ తుమ్మలపల్లి వెంకట్ రెడ్డిలు తెలిపారు.అదేవిదంగా ఆల్ఫాహైస్కూల్‌కు చెందిన టి.మానస, రమ్య, 9.8 సాధించగా, వారిని పాఠశాల ప్రిన్సిపాల్ సలీం అభినందించారు.మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన టి.వేణు 9.7జిపిఏ, కంపసాగర్‌లోని తెలంగాణ ఆదర్శ పాఠశాలకు చెందిన ఆర్,అఖిల, పి.శ్వేతలు 9.5 జిపిఏ సాధించగా, పరీక్షల సమయంలో తండ్రిని కోల్పోయిన తవుడబోయిన గాయత్రి 7.5 జిపిఏ సాధించినట్లు ప్రిన్సిపాల్ బూరుగు నిర్మల తెలిపారు. జిల్లా పరిషత్ పెద్ద దేవులపల్లికి చెందిన ధరణి, కరుణయ, పూజితలు 9.5 జిపిఏ, జిల్లా పరిషత్ దుగ్గేపల్లి పాఠశాలకు చెందిన మేఘన 9.5 జిపిఏ సాధించినట్లు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని ,విద్యార్థులను ఆయా పాఠశాలల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## సర్వమత ప్రార్ధనలు చేసి ఇంటింటి ప్రచారం ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*



కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మంగళవారం పట్టణంలో ప్రచారం నిర్వహించారు. ముందుగా పట్టణంలోని పచ్చులకట్ట సోమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం చర్చి, మసీదులతో ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎలాగైతే కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారో, అలాగే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీనీ అధికారంలోకి తీసుకువచ్చి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, టీపీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవి కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల పక్షాన పోరాడే సీపీఎంను గెలిపించండి

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*



అవినీతిలో నెంబర్ వన్ పోజిషన్‌లో ఉన్న బీజేపీని, అవకాశవాద కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను ఓడించి ప్రజల పక్షాన పోరాడే సీఎం అభ్యర్థి ఎండి.జహంగీర్‌ను గెలిపించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవన్‌లో సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణ అధ్యక్షతన మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిధిగా రాష్ట్ర కమిటీ సభ్యులు నర్సింహ పాల్గొని మాట్లాడుతూ.. అవినీతిపై పోరాటం చేస్తాన్న మోడీ ఇప్పుడు దేశంలో అత్యంత అవినీతి పార్టీగా బీజేపీని మార్చడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు, మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పల్లెర్ల అంజయ్య, ఏదునూరి మల్లేశం, కొండా అశోక్, మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ వార్త

## క్షేత్రపాలకునికి పంచామృత అభిషేకాలు

*హుజూర్‌నగర్‌రూరల్ ఏప్రిల్ 30 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మివేణుగోపాలస్వామి దేవాలయంలో క్షేత్రపాలకుడు శ్రీఆంజనేయస్వామి వా రికి పంచామృత అభిషేకాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి 108 తమలపాకులచే ఆకుపూజ, గంధసింధూరం, పానకం, వడపప్పు, నారికేళం, పులిహోర, పూలదండలతో అలంకరించి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎంపి.లక్ష్మణ్‌రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్‌కుమారాచార్యులు, మనోహరాచార్యులు, ఆలయ సిబ్బంది గోవిందరెడ్డి, కిరణ్‌గౌడ్, ఉపేందర్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బిజెపి ఎంపి అభ్యర్ధి సైదిరెడ్డి గెలుపు కొరకు ప్రచారం

*హుజూర్‌నగర్‌రూరల్ ఏప్రిల్ 30 ప్రభాతవార్త*



బిజెపి పార్టీ నల్లగొండ ఎంపి అభ్యర్ధి శానంపూడి సైదిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మంగళవారం హుజూర్‌నగర్ పట్టణంలోని బూత్‌నెం.225లో బిజెపి నాయకులు గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు ఇంటి రవి, జిల్లా నాయకులు దేనుమకొండ రామరాజు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశాభివృద్ధికి కృషి చేసిన గొప్ప నాయకుడన్నారు. నల్లగొండ బిజెపి పార్టీ ఎంపి అభ్యర్ధి శానంపూడి సైదిరెడ్డి గెలుపు కొరకు ప్రతి కార్యకర్త సైనికుడిలా కృషి చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో కొలో ్లజు నాగేంద్రచారి, శశికళ, లలితమ్మ, పాండు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో పలు కుటుంబాలను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరామర్శించారు. యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామంలో అచ్చిని రాములు అనారోగ్యంతో బాధపడుతుండగా అతన్ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. పెద్ద కందుకూరు గ్రామానికి చెందిన గవ్వల బాలయ్య అనారోగ్యంతో మృతి చెందగా అతని మృతదేహం వద్ద నివాళులర్పించిన తన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. రాజాపేట మండలం నేమిల గ్రామానికి చెందిన గవ్వల భాను ఆకస్మిక మృతితో అతని మృతదేహం వద్ద నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా ఉంటామని తెలిపారు.

# కాంగ్రెస్ హయాంలో చేసిన అభివృద్దే గ్రామాల్లో కనిపిస్తుంది

ఆత్మకూర్(ఎస్),30ఏప్రిల్,ప్రభాతవార్త:

పదేళ్లు కాంగ్రెస్ పార్టీ మరో 10ఏళ్లు టిడిపి పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ దశాబ్దాలుగా అభివృద్ధి చేసిన కాంగ్రెస్‌పార్టీ పథకాలే గ్రామాలలో నేటికీ దర్శనమిస్తున్నాయని మాజి మంత్రి కుందూరు జానారెడ్డి అన్నారు. పార్టీమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని నిమ్మికల్‌లో జరిగిన కాంగ్రెస్‌పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ గ్రామాల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదల బతుకుల్లో వెలుగులు నింపిందని అన్నారు. మాయమాటలతో మధ్యలో అధికారంలోకి వచ్చిన తోక పార్టీలు కాలగర్భంలో గల్లంతవుతుంటే చూస్తున్నామని అన్నారు.నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థిగా తన కుమారుడు రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి ఢిల్లీ పార్లమెంటులో నల్లగొండ జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆయన వ్యాఖ్యానించారు.మాజి మంత్రి రామ్‌రెడ్డి దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ సూర్యాపేట నియోజకవర్గంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం ఎన్నో ఉధ్యమాలు,త్యాగాలు చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉందని, నియోజకవర్గంలో 40వేల ఓట్ల మెజార్టీ రఘువీర్‌రెడ్డికి ఇస్తామని హామీ ఇచ్చారు.ఎంపి అభ్యర్థి రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ తరుపున సంక్షేమ పథకాల అమలుకోసం పార్లమెంటులో పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు.ప్రముఖ జర్నలిస్టు,పట్టణ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ భారతదేశంలో లేకుండా భారతీయులు బానిసలుగా ఉండేవారని అన్నారు. అధికారంలోకి రావాలని బిజెపి ప్రజలకు మా యమాటలు చెప్పి అలవికాని హామీ లతో మోసం చేయాలని ప్ర య త్నిస్తుందని ప్రజలు గుర్తి ంచాలని అన్నారు.ఈ కార్య క్రమంలో మాజి ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య,పిసిసి పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి,తదితర ముఖ్యనాయకులు మాట్లాడారు. ఈ సందర్బంగా కందగట్ల మంగలి తండాకు చెందిన పలువురు నాయకులు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో సర్వోత్తమ్‌రెడ్డి,కొప్పల వేనారెడ్డి, పోతు భాస్కర్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు కందాల వెంకట్‌రెడ్డి, కాకి కృపాకర్ రెడ్డి,పెద్దిరాజు రాజా, గోదాల రంగారెడ్డి, సామ మల్లారెడ్డి, పచ్చిపాల వెంకన్న, శనగని రాంబాబు, బైరు దుర్గయ్య,అనురాధ, పాండు నాయక్,శిగ శ్రీనివాస్ ,రాజు, బీరెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎల్లాచారి, రామ్‌రెడ్డి, సత్యం, శేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి గుణపాఠం చెప్పాలి

## మాజి సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి

పెన్‌పహాడ్,30ఏప్రిల్,ప్రభాతవార్త:

మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ ఎంపి అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ,బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలని మాజి మంత్రి సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని సత్య గార్డెన్స్‌లో నిర్వహించిన నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికల ప్రచార ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెన్‌పహాడ్ మండల ఏర్పాటుకు తాను కృషి చేశానని ,ఆనాడు రైతుల బ్యాంకుల్లో రుణ మాఫీ చేయడంలో ముఖ్య పాత్ర పోషించానని,అనంతారం ఎల్ 26,గడ్డిపెల్లి ఎల్ 27లిఫ్టు ఇరిగేషన్ ఏర్పాటుకు కృషి చేశానని అన్నారు. బిఆర్ఎస్ 10ఏండ్ల పాలనలో 7వేల లక్షల కోట్ల అప్పు చేసిందని తెలిపారు. అనంతరం మాజి మంత్రి దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ పది ఏండ్లు పాలించిన బిఆర్ఎస్ , బిజెపిలు ఇచ్చిన హామీలను మరిచారని , ఈ సారి యువతకు అవకాశం ఇవ్వాలని రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. టూరిజం శాఖ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి మాట్లాడుతూ సూర్యాపేట ప్రజల సంక్షేమం, అభివృద్ధి పథకాలు, ఇందిరమ్మ ఇండ్లు అందాలంటే కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావాలని అన్నారు. మండల పార్టీ అథధ్యక్షుడు తూముల సురేష్‌రావు మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి,మాజి మంత్రి దామోదర్‌రెడ్డి, రాష్ట్రానికి నిధులను తెచ్చి మాచరం రాయి చెరువును రిజర్వ్ చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమరెడ్డి, రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, మాజి మార్కెట్ చైర్మన్ తూముల భుజంగరావు, మండల అధ్యక్షులు తూముల సురేష్‌రావు, నల్లగొండ డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు తండు శ్రీనివాస్‌యాదవ్, మాజి జెడ్పీటిసి పిన్నని కోటేశ్వర్‌రావు, మాజి ఎంపిపి భూక్యా పద్మ,మండల ప్రధాన కార్యదర్శి ఆర్తి కేశయ్య,తదితరులు పాల్గొన్నారు.




# భువనగిరి పార్లమెంటు బిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించండి

## తుంగతుర్తి నియోజకవర్గానికి ఎల్లప్పుడూ అండగా ఉంటా


## మాజి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్

నూతనకల్,30ఏప్రిల్,ప్రభాతవార్త:

భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించాలని తుంగతుర్తి మాజి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఐఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కెసిఆర్ ప్రభుత్వంలో ప్రజలకు జరిగిన మేలును, వారు అందించిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని , మరల ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందాలంటే క్యామ మల్లేష్‌కు ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీని తప్పక గెలిపించాలని కోరారు.బిఆర్ఎస్ పార్టీని కొంతమంది కార్యకర్తలు,నాయకులు వీడి స్వార్థానికి వెళ్లి తల్లిలాంటి పార్టీని మారుతున్నా పార్టీకి జరిగే నష్టమేమి లేదని, ఉన్న కార్యకర్తలతో పార్టీని ముందుకు తీసుకువెళతామని ,దీనితో మిగతా కార్యకర్తలు ఎలాంటి ఆంధోళన చెందాల్సి అవసరం లేదని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని ,ఏది ఏమైనా తుంగతుర్తి గడ్డను విడిచేది లేదని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్,ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్‌గౌడ్, వైస్ ఎంపిపి జక్కి పరమేష్, ఎర్ర పహాడ్ ఎంపిటిసి గాడుదుల రజిత లింగరాజు, చూడి లింగారెడ్డి , గాజుల తిరుమలరావు, వెంకన్న,వీరు యాదవ్, యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.



# సూర్యాపేట వార్త



మెతే, పెన్‌పహాడ్, సూర్యపేట,ఆత్మకూర్,

## 10వ తరగతిలో 93.04 ఉత్తీర్ణత

ఆత్మకూర్(ఎస్),30ఏప్రిల్,ప్రభాతవార్త:

ఆత్మకూర్(ఎస్) మండలం పదవ తరగతిలో 93.04 ఉత్తీర్ణత సాధించింది.మొత్తం 11 ప్రభుత్వ ఉన్నత పాఠశాలు , మోడల్ స్కూల్,గురుకుల,కెజిబివి పాఠశాలలతోపాటు నెమ్మికల్ పిజిఎఫ్ ప్రైవేట్ పాఠశాలలు ఉండగా, 9.7 జిపిఏ ఒక్క గురుకుల మాత్రమే సాధించింది.మండలంలో మొత్తం 357 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 335 మంది ఉత్తీర్ణత సాధించారు. 212 మంది బాలురు పరీక్ష రాయగా, 198 మంది ఉత్తీర్ణత, సాధించారు. 145 మంది బాలికలు పరీక్ష రాయగా, 137మంది ఉత్తీర్ణత సాధించారు.



## ఇసుక అక్రమ రవాణాపై చర్యలు తీసుకోవాలని వినతి

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల ఎమ్మార్వో దామోదర్‌ని సోమవారం కలిసి ఇసుక అక్రమ రవాణా, అక్రమ అనుమతులపై చర్యలు తీసుకోవాలని కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ బొద్దుల నగేష్ కుమార్ కోరారు. వినతిపత్రం అందజేశారు. వివరాల్లోకెళ్తే గత ఆరు నెలలుగా రేణికుంట గ్రామ శివారు రెవెన్యూ వాగుపై ఇతర గ్రామాలు, అధికారుల సహకారంతో ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని ఇసుక అక్రమాన రవాణా చేయడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి రేణికుంట గ్రామ రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, భవిష్యత్తులో గ్రామంలో నిర్మాణాకలు, కనీస అవసరాలకు ఇసుక లేకుండా పోతుందని, ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ బొద్దుల నగేష్ కుమార్, రాజాపేట ఎమ్మార్వో దామోదర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నిబంధనలకు విరుద్ధంగా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా అక్రమంగా ఇసుక రవాణా చేయకూడదని, ఎవరైనా చేస్తే వారిని అడ్డుకొని పోలీస్ వారికి గాని ఎమ్మార్వో సిబ్బందికి గాని తెలియపరచాలని, వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో రేణిగుంట మాజీ ఎంపీటీసీ కోరే వీరయ్య, కురుమ సంఘం అధ్యక్షులు దయ్యాల శ్రీను, పుప్పాల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బొందుగులలో ఐదు ఇండ్లలో చోరీ

### -మూడు తులాల బంగారు ఆభరణాలు, 50వేల నగదు అపహరణ

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం బొందుగుల గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం అర్ధరాత్రి 5 ఇండ్లలో చోరీకి పాల్పడ్డారు. మూడు తులాల బంగారు ఆభరణాలు, 50 వేల నగదు చోరీకి గురైనట్లు బాధితులు తెలిపారు. ఈ విషయంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# కార్మికులను మోసం చేసిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

*భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):*

భువనగిరి జిల్లా ఏరియా హాస్పిటల్‌లో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ గార్డ్స్ కార్మికులను మోసం చేసిన టీవీటీ కాంట్రాక్టర్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ.ఇమ్రాన్ డిమాండ్ చేశారు. మంగళవారం హాస్పిటల్‌లోని అత్యవసర విభాగం ఎదుట కార్మికులు నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 2022 జూన్ నెల నుండి రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 60 ప్రకారం పెంచిన కొత్త వేతనాలను ఆసుపత్రి కార్మికులు అందుకుంటున్నారని, కానీ భువనగిరి జిల్లా ఆసుపత్రిలో మాత్రం అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భువనగిరి జిల్లా ఆస్పత్రిలో ప్రస్తుతం నిర్వహణలో ఉన్న టీవీటీ ఏజెన్సీ కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి కార్మికులకు చెల్లించాల్సిన వేతనాలలో పారదర్శకత లేకుండా కేవలం 10వేలు మాత్రమే చెల్లించి చేతులు దులుపుకుంటున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, శానిటేషన్ కార్మికులు మేడబోయిన లక్ష్మమ్మ, జేరిపోతుల కమలమ్మ, ఇస్తారమ్మ, కృష్ణ, సులోచన, సోమనర్సయ్య, ఉమారాణి, నర్సింహ, లక్ష్మయ్య, లలిత, భారతమ్మ, హేమలత, శారద, నాగరాణి, కిరణ్, శేఖర్, మమత పాల్గొన్నారు.




# ఎస్ఎస్‌సి మండల టాపర్లు వీరే

*గుండాల (ప్రభాతవార్త):*

మంగళవారం ఉదయం వెలువడ్డ పదవ తరగతి పబ్లిక్ పరీక్ష గుండాల మండల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. మండలంలో తొమ్మిది ఉన్నత పాఠశాలలు ఉండగా అందులో 268 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 257 మంది పరీక్షలు రాయగా 247 మంది ఉత్తీర్ణులు అయినట్లు మండల విద్యాశాఖ అధికారి వీపురి శ్రీధర్ తెలిపారు. ఇది ఇలా ఉండగా మండల కేంద్రంలోని గుండాల మోడల్ స్కూల్లో పదో తరగతి చదివిన మచ్చ బిందు 9.8 గ్రేడ్ సాధించి మండల టాపర్‌గా నిలిచారు. ఇదే పాఠశాలలో చదివిన మరో విద్యార్థి నర్రముల దీపికతో పాటు సుద్దాల ఉన్నత పాఠశాలలో చదివిన ముత్యం ప్రియాంకలు 9.7 గ్రేడ్లు సాధించి మండల స్థాయిలో రెండవ స్థానంలో నిలిచారు. అలాగే మూడోస్థానంలో వెల్మజాల ఉన్నత పాఠశాల చదివిన ఎస్.హేమవతి 9.5 గ్రేడ్ సాధించి తృతీయ స్థానంలో నిలిచారు. అలాగే మండల పరిధిలోని సుద్దాల ఉన్నత పాఠశాలలో 22 మంది విద్యార్థుల గాను 22 మంది విద్యార్థులు, వెల్మజాల ఉన్నత పాఠశాలలో 19 మంది విద్యార్థులకు 19 మంది విద్యార్థులు, పెద్ద పడిశాల ఉన్నత పాఠశాలలో ఆరుగురు విద్యార్థుల గాను ఆరుగురు విద్యార్థులు, మండల కేంద్రంలోని కేజీబీవీ ఉన్నత పాఠశాలలో 42 మంది విద్యార్థులకు గాను 42 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కావడంతో విద్యార్థుల తల్లిదండ్రులు సదరు పాఠశాల అధ్యాపక బృందాలను అభినందించారు. మండల స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో పాటు అందుకు తోడ్పడ్డ అధ్యాపక బృందానికి స్థానిక ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్, జడ్పిటిసి కోల్గొండ లక్ష్మి రాములు ప్రత్యేక అభినందనలు తెలిపారు.





# జిల్లాలో పదవ తరగతి ఫలితాల్లో 90.44 శాతం ఉత్తీర్ణత

## -9108 విద్యార్థులకు గాను 8237 మంది విద్యార్థులు ఉత్తీర్ణత

## -జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి

*భువనగిరి (ప్రభాతవార్త):*

మంగళవారం ఉదయం వెలువడ పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో యాదాద్రి భువనగిరి జిల్లాలో 90.44 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణ రెడ్డి తెలిపారు. మార్చి నెలలో నిర్వహించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 9108 మంది విద్యార్థులు హాజరవగా 8237 మంది విద్యార్థులు సాధించినట్లు డీఈవో తెలిపారు. 68 మంది విద్యార్థులు 10 గ్రేడ్ జీపీఎస్ సాధించినట్లు ఆయన తెలిపారు. ఇందులో ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు 31 మంది ఉన్నారు. 75 పాఠశాలలో 100 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత అయినట్లు, ఇందులో 39 ప్రభుత్వ పాఠశాలలో 100 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి నెలలో జరిగిన పదో తరగతి పబ్లికన పరీక్షల్లో జిల్లాలో 4571 మంది బాలుర విద్యార్థులు, 4537 మంది బాలికల విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరయ్యారు. గతంతో పోల్చుకుంటే మంగళవారం వెలువడ పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో భువనగిరి జిల్లాలో 9.5 శాతం ఉత్తీర్ణత పెరిగినట్లు ఆయన తెలిపారు.

# ఆత్మకూరు(ఎం) పది ఫలితాలలో 88.77 శాతం ఉత్తీర్ణత

*ఆత్మకూరు(ఎం) (ప్రభాతవార్త):*

ఆత్మకూరు(ఎం)లో మంగళవారం వెలువడిన పదవ తరగతి ఫలితాలలో మొత్తం 187 మంది విద్యార్థులు పరీక్ష వ్రాయగా 166 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం జరిగిందని, మొత్తం మండలంలో 88.77శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందని మండల విద్యాధికారి వి.శ్రీధర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. మండలంలో ప్రథమ స్థానం కొరటికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పెరబోయిన యోగేంద్ర 9.5 జీపీఏ, రెండవ స్థానం పల్లెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన లోడీ మణికంఠ 9.2 జీపీఏ సాధించినట్లు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ అసత్య ప్రచారం మానుకోవాలి

## -బీజేపీ ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు అజ్మీర కిషన్ నాయక్

*భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):*




రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ అసత్య ప్రచారం మానుకోవాలని బీజేపీ ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు అజ్మీర కిషన్ నాయక్ హెచ్చరించారు. మంగళవారం బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న రేవంత్ రెడ్డి దిగజారి అబద్ధాల గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అన్ని చోట్ల ఓడిపోతుందని తెలిసి అసత్య గోబెల్స్ ప్రచారం చేస్తుందని, ఈ అబద్ధాల ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీని దూషిస్తే సహించేది లేదని, రేవంత్ రెడ్డి ఇప్పటికైనా అసత్య గోబెల్స్ ప్రచారం మానుకొని మేనిఫెస్టోలో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అసత్య ప్రచారాలు మానుకోకపోతే జిల్లా తరఫున సీఎం క్యాంప్ ఆఫీస్‌ను ముట్టడిస్తాం, పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు, దిష్టిబొమ్మలను దహనం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా, మండల, గ్రామ, ఎస్టీ మోర్చా నాయకులు పాల్గొన్నారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త

# అపురూపమైన వీరగల్లు గుర్తింపు

*ఆలేరు (ప్రభాతవార్త):*



ఆలేరు మండలం కేంద్రం కొల్లూరు గ్రామంలోని పాటిగడ్డ మీద శివాలయం, వైష్ణవాలయాల మధ్య కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యులు కుండె గణేష్ అరుదైన అపురూపమైన కొత్త వీరగల్లును మంగళవారం గుర్తించాడు. రెండు చేతుల్లో బాకులతో యుద్ధం చేస్తున్న వీరవనిత తలవెనుక కొప్పుముడిచి చెవులకు కుండలాలు, మెడకు కంటె, చేతులకు కంకణాలు, కాళ్లకు పాంజీబులు ధరించి ఉన్నదని తెలిపారు. రవిక ధరించి మొలకు వీరకాసె కట్టి, నడుమున దట్టితో ఉన్న ఈ వీరగత్తె శిల్పాన్ని చెక్కిన గ్రానైట్ బండ పలక ఐదు అడుగుల కన్న ఎత్తు ఉన్నదని చెప్పారు. తలపైన తోరణం, చెక్కుడు గీతలు ఉన్నాయని తెలిపారు. ఒక చేత కత్తి, మరో చేత డాలు ధరించి యుద్ధం చేసే వీరులు, వీరగత్తెల వీరగల్లులు ఎన్నో ఉన్నాయని చెప్పారు. రెండు చేతుల్లో ఖైజారులతో యుద్ధ రంగంలో దాకాలు ముందు నిలిపి నిలిచిన స్త్రీని వీరగా చూడడం అరుదని తెలిపారు. కొత్త తెలంగాణ చరిత్ర బృందం కన్వీనర్ శ్రీరామోజు హరగోపాల్ ఈ శిల్పం శైలిని బట్టి కాకతీయ కాలానికి చెంది శత్రువులతో పోరాడి వీరస్వర్గం పొందిన వీరవనిత స్మారకంగా వేసినదే ఈ వీరశిల అని చెప్పారు.

# మూడోసారి మోదీని ప్రధాని చేయాలి

*ఆత్మకూరు(ఎం) (ప్రభాతవార్త):*



ఆత్మకూరు మండలంలోని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు కాశీనాథ్ ఆధ్వర్యంలో మంగళవారం సర్వేపల్లి గ్రామంలో ఐకేపీ సెంటర్‌లో అమాలి కార్మికులు రైతన్నలతో, ఉపాధి కూలీలను బీజేపీకి ఓటేసి మూడోసారి నరేంద్ర మోదీని ప్రధాని చేయాలని భువనగిరి పార్లమెంట్‌లో బూర నర్సయ్య గౌడ్‌ని గెలిపించి అనేక సంక్షేమ పథకాలను భువనగిరి పార్లమెంట్ ప్రజలకు దక్కే విధంగా కృషి చేస్తారని బీజేపీ నాయకులు ఓటర్లను ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి తవిటి రాంరెడ్డి, దళిత మోర్చా అధ్యక్షులు మేడి సాగర్, బూత్ అధ్యక్షులు మహేష్, యువ మోర్చా నాయకులు గణేష్, ఉపేందర్ రెడ్డి, నరేష్, సురేష్, శ్రీనివాస్, మల్లికార్జున్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాలలో గురుకుల విద్యార్థుల ప్రతిభ

## 6 పాఠశాలల్లో నూరుశాతం ఉత్తీర్ణత

*నేరేడుచర్లటౌన్ ఏప్రిల్ 30 ప్రభాతవార్త*

10వ తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలోని చిల్లేపల్లి బిసి గురుకుల బాలుర పాఠశాల. మున్సిపాల్టీపరిధిలోని రామాపురం బాలుర గురుకుల పాఠశాలలోని విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించడంతోపాటు 7గురు విద్యార్థులు 10/10 జిపిఏ సాధించినట్లు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎన్.అనిత, వెంకటప్పయ్యలు మంగళవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. చిల్లేపల్లిలోని బిసి బాలికల పాఠశాలలో మొత్తం 73మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 6గురు విద్యార్థినిలు నవ్యత, సాయివర్షిని, శిరి, శ్రావణి, ఉపేందర్, వైష్ణవిలు 10/10 సాధించగా, మిగిలిన 35మంది విద్యార్థులకు 9 జిపి, 23 మంది విద్యార్థులకు 3 జిపి, 9 మంది విద్యార్థులు 7 జిపి సాధించారు. నేరేడుచర్ల బాలికల గురుకుల పాఠశాలలో మొత్తం 76 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా రమావత్ పవన్‌కుమార్ 10/10 సాధించగా మిగిలిన 35 మందికి 9.8, మరో 40 మందికి 3.9 సాధించినట్లు తెలిపారు. కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా 100 శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. స్థానిక శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం విదా ్యర్థిని సిహెచ్.లక్ష్మి ్మ ప్రియ, పినాకిల్



విద్యార్థులు అనంతు అశ్లేష, మహమ్మద్ జునైరా, శ్రీఅంజలి స్కూల్ విద్యార్థులు డి.మహేశ్వరి, పి.యశస్వి, ప్రగతి విద్యాలయం విద్యార్థి ఎం.శరన్ తేజలు 10/10 జిపిఏ సాధించారు. మండలంలోని చింతకుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రామాపురంలోని బాలుర గురుకుల పాఠశాల, చిల్లేపల్లిలోని బాలికల గురుకుల పాఠశాల, స్థానిక నాగార్జున పాఠశాల, అంజలి స్కూల్, శ్రీవాణి పాఠశాలలు నూరు శాతం ఫలితాలు సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విదా ్యర్థినీ విద్యార్థులను తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు.




# మేడేను జయప్రదం చేయాలి

*నేరేడుచర్లటౌన్ ఏప్రిల్ 30 ప్రభాతవార్త*



మేడేను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు పిలుపునిచ్చారు. మంగళవారం నేరేడుచర్లలోని వివిధ పరిశ్రమలలోపని చేస్తున్న కార్మికులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని కాపాడుకోవాలని, కార్మిక హక్కులకు భంగంవాటిల్లే ప్రమాదం పొంచి ఉన్నందున కార్మికులు మేల్కొని కార్మిక వ్యతిరేక మతోన్మాద బిజెపిని 2024 పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించడమే లక్ష్యంగా పని చేయాలన్నారు. మేడే స్ఫూర్తిని రగిలిస్తూ కార్మికులే కాక రైతులు, వ్యవసాయ కార్మికులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు కూడా కదలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి, సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, రైతుసంఘం జిల్లా నాయకులు పాతూరి శ్రీనివాసరావు, కార్మికులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# కార్పోరేట్ శక్తుల చేతుల్లో బిజెపి ప్రభుత్వం

## సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు

*హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 30 ప్రభాతవార్త*

కార్పోరేట్ శక్తుల చేతుల్లో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నడుస్తుందని సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం సిపిఐ కార్యాలయంలోజరిగిన మేడే వేడుకల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోని ప్రభుత్వరంగ పరిశ్రమల ప్రైవేటీకరణతో సంపద కార్పోరేట్ శక్తులకే పరిమితమైందన్నారు. బిజెపి ప్రభుత్వం కార్మిక కర్షక పేద ప్రజల వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని విమర్శించారు. ఉద్యమాలద్వారా సాధించుకున్న హక్కులను నాలుగుకోడ్‌లను ఏర్పాటు చేసి బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తుందన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో కార్మికులు ఐకమత్యంతో లౌకిక శక్తులకు ఓటు వేసి బిజెపి ప్రభుత్వాన్ని చిత్తుగా ఓడించాలని కోరారు. ఎంతో మంది అమరుల ఆశయాలను సాధించేందుకు అన్ని వర్గాల కార్మికులు మేడే వేడుకలలో




పాల్గొని కారి ్మకుల శక్తి ఐక ్యత చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, సిపిఐ జిల్లా కార ్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివా స్, దేవరం మల్లీశ ్వరి, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్, జక్కుల రమేష్, యల్లావుల గౌతమ్ పాల్గొన్నారు.

# రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

*మేళ్లచెరువు ఏప్రిల్ 30 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్లచెరువులో మంగళవారం జరిగిన కాం గ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో జడ్పీటిసి చాగంరెడ్డి పద ్మ గోవిందరెడ్డి మాట్లాడుతూ నల్లగొండ పార్లమెంట్ సభ్యునిగా కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గంలో ఉన్న అ న్ని మండలాలకన్నా మేళ్లచెరువు మండలంలో ఎక్కువ మెజార్టీ వచ్చేందుకు కార్యకర్తలంతా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. మహిళలకు ఉచిత బస్ పథకం, ఇండ్లకు జీరో కరెంట్ బిల్లు, రూ.500లకే గ్యాస్ సిలిండర్, ఇంకా పలు పథకాల గురించి సుదీర్ఘంగా వివరించారు. ఈ సమావేశంలో ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు, వైస్ ఎంపిపి గాయం గోపిరెడ్డి, కాకునూరు భాస్కర్‌రెడ్డి, శెట్టి రామచంద్రరావు, పోశం వెంకటరెడ్డి, కందుల సురేష్ చౌదరి, కమతం శ్రీనివాసరావు, పెండ్లిలచ ్చయ్యతోపాటు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పది ఫలితాలలో మైనార్టీ గురుకుల విద్యార్థులకు 100 శాతం ఫలితాలు

*హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 30 ప్రభాతవార్త*

మంగళవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో హుజూర్‌నగర్ బాలికల మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి టాపర్లుగా నిలిచారు. మొత్తం 58 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా అందరు ఉత్తీర్ణత సాధించడంతో పదవ తరగతిలో 100శాతం ఫలితాలు సాధించారు. పాఠశాలకుచెందిన కారపాటి భవ్య 10 జిపిఏతో పాఠశాల టాపర్‌గా నిలిచింది. 9 జిపిఏ 19 మంది విద్యార్థులు సాధించగా, 8 జిపిఏ 33 మంది విద్యార్థులు సాధించారు.7 జిపిఏ 5 మంది విద్యార్థులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రెహనా, ఉపాధ్యాయులు మంచి



మార్కులు సాధించిన విద్యార్థులకు, వారి తల్లి దండ్రులకు అభినందనలు తెలియజేశారు.

# మేళ్లచెరువులో 329 మంది 10వ తరగతి విద్యార్థులు ఉత్తీర్ణత

*మేళ్లచెరువు ఏప్రిల్ 30 ప్రభాతవార్త*

మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్, ఉన్నత పాఠశాలల నుంచి 350 మంది 10వ తరగతి విద్యార్థులు పరీక్షలు రాయగా 329 మంది పాస్ అయ్యారని, 21 మంది ఫెయిల్ అయ్యారని, మొత్తం మండలంమీద 94 శాతం ఉత్తీర్ణత సాధించామని మంగళవారం ఎంఈవో భూక్య సైదానాయక్ తెలిపారు.

# పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినిలు

*హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 30 ప్రభాతవార్త*



పదవ తరగతి పరీక్ష ఫలితాలలో సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని ప్రధానోపాధ్యాయులు ఎం.డి అబ్దుల్ లతీఫ్ తెలిపారు. తెలుగు మీడియంలో 20 మంది పరీక్షలు రాయగా 16 మంది ఉత్తీర్ణత సాధించారని, ఇంగ్లీష్ మీడియంలో 56 మంది పరీక్షకు హాజరు కాగా వారిలో 54 మంది ఉత్తీర్ణత సాధించారని, వీరిలో తోట నాగమణి 9.7 జిపిఏ, తుపాకుల సత్య 9.5 జిపిఏ సాధించారని తెలిపారు. ఉత్తీర్ణత సాధించి న విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

# బిజెపి ఇంటింటి ప్రచారం

*నేరేడుచర్లటౌన్ ఏప్రిల్ 30 ప్రభాతవార్త*



బిజెపి పార్టీ నల్లగొండ ఎంపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మంగళవారం బిజెపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు పార్ధనబోయిన విజయ్‌కుమార్ మండలంలోని దిర్శించర్లలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ భారతదేశానికిబిజెపి నాయకత్వమే శ్రీరామరక్ష అని అలాంటి పార్టీ తిరిగి అధికారంలోకి రావాలంటే బిజెపి ఎంపి అభ్యర్థులనే గెలిపించుకోవలసిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ కార ్యక్రమంలో మండల కోఆర్డినేటర్ చింతలచెరువు సతీష్, దిద్దకుంట్ల విజయ్‌రెడ్డి, పంగ వెంకటేశ్వర్లు, జొన్నలగడ్డ శ్రీను, పత్తేపురం వెంకటేష్, పంగ వెంకన్న,వెంకటరమణ, వినోద్, చారి, గుమ్మడవెల్లి నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమా చాలీసా పారాయణములు

*మేళ్లచెరువు ఏప్రిల్ 30 ప్రభాతవార్త*

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా హనుమా చాలీసా పారాయణములు, సింధూరంతో వివిధ రకాల పుష్పాలతో అలంకరణ, తమలపాకులతో అర్చనలు, అభిషేకములు, హారతులు, అన్న ప్రసాదవితరణ, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు అత ్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర ్మన్ శెట్టి రాజకుమార్, సుదర్శనం మోహనకృష్ణమాచార్యులు, కృష ్ణప్రసాద్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఎస్‌ఎస్‌సిలో ప్రభుత్వ పాఠశాలలో మండల్ టాపర్లు వీరే

*తిరుమలగిరి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:*

మంగళవారం ఉదయం వెలుపడ్డ పదవ తరగతి పబ్లిక్ పరీక్ష తిరుమలగిరి మండల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. మండలంలో 8 ఉన్నత పాఠశాలలు ఉండగా అందులో 306 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 303 మంది ఉత్తీర్ణులు అయినట్టు మండల విద్యాశాఖ అధికారి ఐ. శాంతయ్య తెలిపారు. ఇది ఇలా ఉండగా మండలంలోని మోడల్ సూనకల్ అనంతరంలో పదో తరగతి చదివిన ఏ వర్ష 9.7 మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ తిరుమలగిరిలో పదవ తరగతి చదివిన పి. ప్రవళిక, ఆర్. యశ్వంత్‌లకు 9.7 గ్రేడ్ సాధించి మండల టాపర్‌గా నిలిచారు. మండల స్థాయిలో రెండవ స్థానంలో జడ్పీహెచ్ఎస్ వెలిశాల పాఠశాలల్లో చదివిన విద్యార్థిని జాటో శిరీషకు 9.5 నిలిచారు. అలాగే మూడో స్థానంలో జలాల్పురం ఉన్నత పాఠశాల చదివిన డి. పూజశ్రీ 9.3 గ్రేడ్ సాధించి తృతీయ స్థానంలో నిలిచారు. అలాగే మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో 103 మంది విద్యార్థుల గాను 100 మంది విద్యార్థులు, కేజీవిపి 15 మందికి గాను 15 మంది విద్యార్థులు, జడ్పీహెచ్ఎస్ తొండ 10 మందికి 10 మంది జెడ్పిహెచ్ఎస్ తాటిపాములలో 22 మందికి 22 మంది జడ్పిహెచ్ఎస్ వెలిశాల 13 మంది 13 మంది జెడ్పిహెచ్ఎస్ గుండెపురి 12 మంది 12 మంది జెడ్పిహెచ్ఎస్ జలాల్పురం 44 మంది 43 మంది మోడల్ స్కూల్ అనంతారం 87 మంది 87 మంది ఉత్తీర్ణత సాధించారని ఆయన తెలిపారు. విద్యార్థులు ఉత్తీర్ణులు కావడంతో విద్యార్థుల తల్లిదండ్రులు సదరు పాఠశాల అధ్యాపక బృందాలకు అబభింనదనలు తెలిపారు. మండల స్థాయిలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో పాటు అధ్యాపకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



# వేములపల్లి మండలంలో 97 శాతం ఉత్తీర్ణత

## -229 మంది విద్యార్థులకు గాను 223 మంది ఉత్తీర్ణులు

*వేములపల్లి ప్రభాతవార్త:*

మండల వ్యాప్తంగా మంగళవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి 97 శాతం ఉత్తీర్ణతతో మంచి ఫలితాలు సాధించడం జరిగిందని మండల విద్యాధికారి ఎం.బాలాజీ నాయక్ తెలిపారు. పరీక్షలకు హాజరైయందుకు గాను 229 మంది విద్యార్థులు ఫీజు కట్టి పరీక్షలకు హాజరుకాగా వీరిలో 223 మంది ఉత్తీర్ణులు కావడం జరిగిందన్నారు. ఆరుగురు విద్యార్థులు ఫెయిల్ కావడం జరిగిందన్నారు. జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల రావులపెంటకు చెందిన మద్దుల హారిక, గడ్డమీది ఖుషి 9.5 జీపీఏతో సంయుక్తంగా మొదటి స్థానం సాధించగా, మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థి 9 జీపీఏతో ద్వితీయ స్థానంలో నిలవడం జరిగిందన్నారు. తెలుగు మీడియంలో మొదటి స్తానం ఆమనగల్లు విద్యార్థి 9.7 జీపీఏ సాధించినట్లు ఆయన తెలియజేశారు.

# బూర నర్సయ్యకై కదం తొక్కిన రాజాపేట మండలం

## -పల్లె పల్లెన బ్రహ్మరథం పట్టిన మండల ప్రజలు



*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండలం బేగంపేట, రేణిగుంట, రాజాపేట, నమిల, దూది వెంకటాపురం, రఘునాథపురం గ్రామాల్లో సోమవారం రాత్రి ఎన్నికల ప్రచారంలో భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు, ప్రస్తుత బీజేపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ రోడ్ షోలో పాల్గొని మాట్లాడారు. మహిళలు, ప్రజలు, రైతులు, యువకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రవేశ పెడుతున్న అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు, ఉచిత రేషన్ బియ్యం, ఉజ్వల పథకం గ్యాస్, కరోనా టీకా, ఉపాధి హామీ పథకం, పీఎం కిసాన్ రూ.6వేలు, రైతులకు ఇచ్చిన ఘనత బీజేపీ ప్రధాని నరేంద్ర మోదీకి దక్కిందని అన్నారు. ఢిల్లీలో మోడీ, భువనగిరిలో బూర అనే నినాదంతో ప్రతి ఒక్కరు కమలం పువ్వు గుర్తు మీద ఓటు వేసి గెలిపించాలని కోరారు. తాను ఎంపీగా గెలిచాక చేసిన అభివృద్ధికి నిదర్శనమని, ప్రస్తుతం పార్లమెంట్‌లో జరిగిన, జరుగుతున్న అభివృద్ధి పనులు వివరించారు. తాను ప్రతిపక్షంలో ఉండి మోదీ సహకారంతో అభివృద్ధి చేసానని, ఇప్పుడు బీజేపీ ఎంపీ అభ్యర్థిగా భువనగిరి పార్లమెంట్ నుంచి ఎంపీగా అభ్యర్థిగా వొస్తున్న అని, కమలం పువ్వుపై ఓటు వేసి భారీ మెజార్టీ ఇచ్చి గెలిపిస్తే కేంద్ర సహకారంతో మరిన్ని సంక్షేమ అభివృద్ధి సాధించవచ్చని తెలియజేశారు. రాజాపేట మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు దాచేపల్లి రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాసులు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కస్తూరి మాధురి చంద్ర, మాజీ మండల అధ్యక్షులు కాయితి బాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు గవ్వల సిద్ధేశ్వర్, గాండ్ల నర్సింగరావు, గుజ్జ రామచంద్రం, మాజీ సర్పంచ్ మేకల మమత రమేష్, కిసాన్ మోర్చా అధ్యక్షులు మెండు భగవాన్ రెడ్డి, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ నాయక్, కానుగంటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# మండల స్థాయి ర్యాంకులు సాధించిన రఘునాధపురం హై స్కూల్ విద్యార్థులు

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండలం రఘునాధపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2023-24 విద్యా సం వత్సరం పదవ తరగతి ఫలితాల్లో విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మండలంలోని పాఠశాల అన్నిట్లో కల్లా ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాం కులు రఘునాధపురం పాఠశాల కైవసం చేసుకుంది. కొంగరి రాకేష్ 10కై10 జీపీఏతో మండలంలో ప్రథమ స్థానంలో నిలువగా వడ్లకొండ స్నిగ్ధ, కొంగరి నవ్యశ్రీ 9.7 జిపిఏతో ద్వితీయ స్థానంలో నిలువగా ముగ్గురు విద్యార్థులకు 9.5 జీపీఏతో తృతీయ స్థానంలో నిలిచారు. ఈ ఫలితాల పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఉత్తమ ఫలితాలు సాధించినటువంటి విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. పాఠశాల ఉపాధ్యాయ బృంద బింగి భాస్కర్, కీసరి రమేష్, శ్రీనివాస చారి, నాగలక్ష్మి, బాల భవాని, సత్యనారాయణ, ఇతర ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు. గత 15 సంవత్సరాలుగా రఘునాధపురం ఉన్నత పాఠశాల జిల్లా స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధిస్తూ ఉండగా ఈసారి కూడా ఉత్తమ ఫలితాలతో దూసుకెల్లడంతో జిల్లా విద్యాధికారి, ప్రతినిధులు, జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్, ఇతరులు అభినందనలు తెలియజేశారు.




# యాదగిరిగుట్టలో బీఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*

యాదగిరిగుట్ట పట్టణంలో మంగళవారం బీఆర్ఎస్ ముఖ్య నాయకులు పాపట్ల నరహరి ఆధ్వర్యంలో కార్యకర్తలు ఇంటింటి ప్రచారంలో పాల్గొని భువనగిరి బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలు ప్రభుత్వ పథకాలతో ఏ విధంగా లబ్ధి పొందారు ప్రజలకు వివరిస్తూ ఈసారి తప్పకుండా ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశం కారు గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపిస్తే యాదాద్రి భువనగిరి జిల్లా ఇంకా అభివృద్ధి పథంలో నడిచే విధంగా బీఆర్ఎస్ తోడ్పడుతుందని ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాల్సిందిగా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తుంగతుర్తి వార్త



తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సత్తా

*అడ్డగూడూరు ప్రభాతవార్త:*

పదో తరగతి ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. మండలంలో 181 మంది పరీక్ష రాయగా 180 మంది ఉత్తీర్ణత సాధించినట్లు మంగళవారం ఎంఈవో శ్రీధర్ తెలిపారు. అడ్డగూడూరు, చౌల్లరామరం, డి.రేపాక, కంచనపెల్లి, ఆజీంపేట కేజీబీవీ, గురుకుల పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణత సాధించాయన్నారు. గురుకుల విద్యార్థిని హాసిని 10 జీపీఏతో మండల టాపర్‌గా నిలిచారు.




# వేములపల్లి మండలంలో 97 శాతం ఉత్తీర్ణత

## -229 మంది విద్యార్థులకు గాను 223 మంది ఉత్తీర్ణులు

*వేములపల్లి ప్రభాతవార్త:*

మండల వ్యాప్తంగా మంగళవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి 97 శాతం ఉత్తీర్ణతతో మంచి ఫలితాలు సాధించడం జరిగిందని మండల విద్యాధికారి ఎం.బాలాజీ నాయక్ తెలిపారు. పరీక్షలకు హాజరైయందుకు గాను 229 మంది విద్యార్థులు ఫీజు కట్టి పరీక్షలకు హాజరుకాగా వీరిలో 223 మంది ఉత్తీర్ణులు కావడం జరిగిందన్నారు. ఆరుగురు విద్యార్థులు ఫెయిల్ కావడం జరిగిందన్నారు. జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల రావులపెంటకు చెందిన మద్దుల హారిక, గడ్డమీది ఖుషి 9.5 జీపీఏతో సంయుక్తంగా మొదటి స్థానం సాధించగా, మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థి 9 జీపీఏతో ద్వితీయ స్థానంలో నిలవడం జరిగిందన్నారు. తెలుగు మీడియంలో మొదటి స్తానం ఆమనగల్లు విద్యార్థి 9.7 జీపీఏ సాధించినట్లు ఆయన తెలియజేశారు.


# మాడ్గులపల్లి మండలంలో 170 విద్యార్థులకుగాను 155 మంది ఉత్తీర్ణులు

*మాడ్గులపల్లి ప్రభాతవార్త:*

మండల వ్యాప్తంగా మంగళవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి 91 శాతం ఉత్తీర్ణతతో ఫలితాలు సాధించడం జరిగిందని మండల విద్యాధికారి ఎం.బాలాజీ నాయక్ తెలిపారు. పరీక్షలకు హాజరైయందుకు గాను 170 మంది విద్యార్థులు ఫీజు కట్టి పరీక్షలకు హాజరుకాగా వీరిలో 155 మంది ఉత్తీర్ణులు కావడం జరిగిందన్నారు. వీరిలో 15 మంది విద్యార్థులు ఫెయిల్ కావడం జరిగిందన్నారు. జిల్లాపరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆగా మోత్కూర్‌కు చెందిన విద్యార్థి బి.మానస హారిక, గడ్డమీది ఖుషి 9.5 జీపీఏతో మొదటి స్థానం సాధించడం జరిగిందన్నారు.



# నమిలలో వ్యక్తి ఆత్మహత్య

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండలం నమిల గ్రామలో గవ్వల భాను(24) అనే వ్యక్తి మంగళవారం ఆత్మహత్య చేసుకున్నారు. వ్యవసాయ భాయి వద్ద మామిడి చెట్టుకు ఆయన ఉరేసుకున్నారు. కారణాలు తెలియరాలేదు. బాలయ్య జయమ్మల కుమారుడు అయిన భానుకు వివాహం కాలేదు.



# మాదిగల మద్దతు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థికే

**కోదాడ రూరల్, ప్రభాతవార్త :** నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డికే మాదిగల సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతబాబు మాదిగ అన్నారు. మంగళవారం పట్టణంలోని పట్టణ అధ్యక్షుడు ఏర్పుల చిన్ని మాదిగ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య ఆదేశాల మేరకు త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలం అంతా ఐక్యంగా ఉండి రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాదిగలను సముచిత స్థానం కల్పిస్తామని, ఎమ్మెల్సీ, రాజ్యసభ, నామినేటెడ్ పోస్టుల్లో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఇతర పథకాలకు మళ్ళించి దళిత బంధు పేరిట మాదిగలను మోసం చేసిందని అన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మతోన్మాద పార్టీ అని కులాలు, మతాల మధ్య చిచ్చు పెడుతున్న బీజేపీ పార్టీని గ్రామస్థాయి నుంచి తరిమి కొట్టాలన్నారు. రాష్ట్రంలో ఉన్న 17 ఎంపీ స్థానాల్లో మాదిగల



అందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పల్లేటి లక్ష్మణ్ మాదిగ, రాష్ట్ర కునుకు జానయ్య, బాణాల అబ్రహం, బొల్లపోగు స్వామి, నారకట్ల ప్రసాద్, కొత్తపల్లి శ్రీనివాస్, ఉప్పుల్లి వినోద్, రాంబాబు, పెదమర్తి బాబురావు, ఏర్పుల వేణు, చింత వినయ్‌కుమార్, గోపి, రాహుల్, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువతను మోసగించిన బీజేపీని ఓడించండి

**-డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్ పిలుపు**



**మునగాల, ప్రభాతవార్త :** ఏడాదికి రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామని 2014 సాధారణ ఎన్నికల సమయంలో బీజేపీ పార్టీ నరేంద్ర మోడీ దేశ యువతకు చేసిన వాగ్దానం అమలు చేయకుండా యువతను మోసగించిందని, అలాంటి మతతత్వ పార్టీ బీజేపీని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్ పిలుపునిచ్చారు. మునగాల మండలం నేలమర్రి గ్రామంలో జరిగిన డివైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ .. గత పదేండ్లుగా బీజేపీనే కేంద్రంలో అధికారంలో ఉండి ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగాలు కల్పించాల్సిన బాధ్యత ఉన్న మోడీ మాట తప్పారని మండిపడ్డారు. ఇచ్చిన హామీలన్ని ఏమయ్యాయని ప్రశ్నించారు. విద్య, ఉపాధి ఉద్యోగ కల్పనకు చర్యలు చేపట్టకుండా నిరంతరం మత విద్వేషాలు భావోద్వేగాలు రెచ్చగొడుతూ రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నించిందన్నారు. మరొకసారి ఎన్నికల్లో మత ఉద్రిక్తలు రెచ్చగొట్టి అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తుందన్నారు. దేశ రక్షణ కొరకు రాజ్యాంగ ప్రజాస్వామ్య హక్కుల కొరకు బీజేపీని ఓడించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందుకనే యువత చైతన్యవంతంగా ఆలోచించి బీజేపీని ఓడించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు బచ్చలకూర సురేందర్, బచ్చలకూర సికిందర్, సోమపంగు సూర్యతేజ, సాయితేజ, గోపి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## మేడి హేమంత్ సాయికి ఘన సన్మానం

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన మేడి కృష్ణయ్య కుమారుడు మేడి హేమంత్ సాయి నల్లగొండలోని ఎంబిఆర్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నాడు. మంగళవారం ప్రకటించిన పదో తరగతి పరీక్ష ఫలితాలలో 9.5 జీపిఏ సాధించి ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ఈసందర్భంగా విద్యార్థి సాయి కుమార్‌ను ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మేడి హరికృష్ణ శాలువాతో ఘనంగా సన్మానించారు. మిఠాయి తినిపించి అభినందించారు. ఉన్నత చదువుల్లో కూడా రాణించాలని సూచించారు. ఈకార్యక్రమంలో సేవాసంస్థ సభ్యులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామలను భారీ మెజార్టీతో గెలిపించాలి

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డి చెయ్యి గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ కాటం వెంకటేశం కోరారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో ఆయన ఆ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మెనిఫెస్టో పత్రాలను అందజేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, నాయకులు దేశబోయిన మల్లమ్మపాపయ్య, చీమల వీరేశం, అంతటి నర్సింహగౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, గోలి గణేష్, పద్మారెడ్డి, సురేష్, శ్రీశైలం, కాటం సత్తయ్య, దేశబోయిన మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



## అయేషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం

**చిలుకూరు, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** అయేషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం అమృతా హస్పటల్ కోదాడలో చికిత్స పొందుతున్న మహిళా పెషేంట్‌కు 0 పాజిటివ్ బ్లెడ్ అవసరం పడగా చిలుకూరు మండలంలోని జెర్రిపోతులగూడెం గ్రామ అయేషా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఇమ్రాన్ స్పందించి వారి గ్రూప్‌లో సభ్యులైన అంబటి దుర్గయ్యతో రక్తదానం చేయించినట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి ఏ అవసరం ఉన్నా తన వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ హుసేన్, బుడిగె శివ, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## మునగాల మండలంలో ఎస్ఎస్‌సీ ఉత్తీర్ణత 97.38 శాతం

**మునగాల, ప్రభాతవార్త :** మండలంలోని ఎస్ఎస్‌సీ ఉత్తీర్ణత 97.38 శాతం సాధించినట్లు ఎంఈవో సలీం షరీఫ్ తెలిపారు. మునగాల మండలంలో 14 ప్రభుత్వ పాఠశాలలో 4 ప్రైవేటు పాఠశాలలు ఉండగా 343 మంది విద్యార్థులకు 334 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 96.90 శాతం ఉత్తీర్ణత సాధించగా ప్రైవేటు పాఠశాలలు 100 శాతం సాధించినట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా 97.38 శాతం రాగ నేలమర్రి పాఠశాల విద్యార్థులు 10 జీపీఏ ఆదర్శ పాఠశాల విద్యార్థులు 9.7 జీపీ మార్కులు సాధించారన్నారు. అత్యధిక మార్కు సాధించిన విద్యార్థులను ఆయా పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.



## వ్యక్తి ఆత్మహత్య

**పెద్దవూర, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** మండలంలో పుల్యాతండాకు చెందిన ధనావత్ బిచ్చు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉరబావితండాకు చెందిన అంగోతు స్వామి అను అతని వద్ద జీతం ఉంటూ ధనావత్ బిచ్చు జీవనం సాగిస్తున్నాడని తెలిపారు. 29వ తేదీన సాయంత్రం బిచ్చు ఇంటి నుండి వెళ్లి ఉరబావితండా శివారులోని వరద కాలువ పక్కన చెట్టుకు ఎలక్ట్రికల్ వైర్‌తో ఉరి వేసుకుని చనిపోయాడు. మంగళవారం ఉదయం అటువైపు వెళ్లిన వారు గమనించి తన కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వారు వెళ్లి మృతుడి శవాన్ని చూసి సాగర్ ఆస్పత్రికి తరలించారు. మృతుడి మరణంలో అనుమానం ఉందని కుటుంబ సభ్యులు తెలుపగా అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించామని ఎస్ఐ వీరబాబు తెలిపారు. మృతుడికి ఇద్దరు కుమారులు నాగు, రాంబాబు ఒక కుమార్తె కలరు. అందరి వివాహాలు అయిపోయాయి. మృతుడి భార్య మౌలి ఉన్నారు.



## కొండమల్లేపల్లి మండలంలో బీఆర్ఎస్ దుకాణం బంద్

**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:**



కొండమల్లేపల్లి మండల పరిధిలోని చెన్నారం గ్రామపంచాయతీ నుండి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ సమక్షంలో చెన్నారం గ్రామం నుండి బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు వెంకటేష్, గ్రామ పెద్దలు, చెన్నారం టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు టీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. 50కుటుంబాలు టీఆర్ఎస్ పార్టీని విస్మరించి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. దేవరకొండ ఎమ్మెల్యే సమక్షంలో అభివృద్ధి చెందుతున్న కార్యక్రమాలను చూసి ఆకర్షితులై మంగళవారం భారీ ఎత్తున పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉట్కూరి వేమన్‌రెడ్డి, చెన్నారం ఎంపీటీసీ జగన్‌నాయక్, మాజీ ఎంపీటీసీ లాలునాయక్, మాజీ సర్పంచ్ ఎం.సింగ్, లలిత, రాములు, అనిత, రాములు, రతన్‌లాల్, రాజు, శ్రీను, బాల్‌సింగ్, కృష్ణారెడ్డి, మోహన్, కబీర్ తదితరులు పాల్గొన్నారు.

## 10జీపీఏ సాధించిన అభినయ

**తుంగతుర్తి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం తూర్పుగూడెం గ్రామానికి చెందిన గుండ్ల భద్రయ్య ఉపేంద్ర దంపతుల కుమార్తె గుండ్ల అభినయ పసునూరు మోడల్ స్కూల్‌లో విద్యను అభ్యసిస్తూ ప్రైవేట్ స్కూల్‌కి దీటుగా తాజాగా వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 10జీపీఏ సాధించి జిల్లా స్థాయిలో టాపర్‌గా నిలిచింది. కళాశాల బృందం, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు అభినందించారు.



## పది ఫలితాలలో ఎస్‌పిఆర్ ప్రభంజనం

**నార్కట్‌పల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంగళవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో మండలంలోని ఎస్‌పిఆర్ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. 10 జీపిఏతో మండల మొదటి ర్యాంకు సాధించారు అనుష, 9.8 జీపిఏతో శృతి,మనీష,రక్షితలు మండల స్థాయి 2వ ర్యాంకు సాధించగా, 9.7తో గౌతమ్ రెడ్డి మూడవ ర్యాంకును సాధించారని , అదే విధంగా 9 జీపిఏ పైగా 21 మంది విద్యార్థులు సాధించడంతో పాటు 100 శాతం ఉత్తీరణతతో ఉత్తమ ఫలితాలను సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ కోన్‌రెడ్డి శ్రీపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తమ ప్రతిభ మరియు ఉపాధ్యాయుల కఠిన పరిశ్రమతో ఉత్తమ ఫలితాలను సాధించినందుకు గాను పాఠశాల చైర్మన్ అలుగుబెల్లి కరుణాకర్ రెడ్డి, ఫౌండర్ శ్రీపతిరెడ్డి, డైరెక్టర్లు విష్ణుమూర్తి, ఉపేందర్ రెడ్డి, ఉమామహేశ్వర్ మరియు అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.

# బీఆర్ఎస్‌ను వీడుతున్న కీలక నేతలు

- క్యూ కట్టి కాంగ్రెస్‌లో చేరుతున్న ద్వితీయశ్రేణి నాయకులు
- కారు దిగి కాంగ్రెస్‌లోకి ...
- గులాబీ నాయకత్వాన్ని కలవర పెడుతున్న జంప్ జలానీలు
- కాంగ్రెస్ క్యాడర్‌లో నయా జోష్ ...













**భువనగిరి, ప్రభాతవార్త :** లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది ప్రతిపక్షాలకు చెందిన కీలక నేతలు క్యూ కట్టి కాంగ్రెస్‌లో చేరుతున్నారు. పోలింగ్ సమయం దగ్గర పడుతున్న కొద్దిగా భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో వివిధ పార్టీలకు చెందిన కీలక నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటుండడంతో ఆ పార్టీ క్యాడర్‌లో నయా జోష్ నింపినట్లు అవుతుంది. ఇదిలా ఉండగా ... అసెంబ్లీ ఎన్నికల్లో రికార్డు స్థాయిలో ప్రతిపక్షాలను కంగు తినిపిస్తూ మెజార్టీ సాధించిన కాంగ్రెస్ శ్రేణుల్లో ఉన్న ఊపును అదే తరహాలో పార్లమెంట్ ఎన్నికల్లో ఉపయోగించుకుని రెట్టింపు ఉత్సాహంతో తిరుగులేని ఆధిక్యంతో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఉమ్మడి జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో పాటు భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలిపించి తీరాలన్న ధీమాతో తనదైన శైలిలో ప్రత్యర్థి పార్టీలను కంగుతినిపించే తరహాలో చేరికలను ప్రోత్సహిస్తున్నారు. ఇటీవల శాసనమండలి చైర్మన్ గుత్త సుఖేందర్‌రెడ్డి తనయుడు సైతం రాష్ట్ర ముఖ్యమంత్రి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో కొంత అలజడి మొదలైంది. ఇప్పటికే యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని గుండాల, మోత్కూరు, అడ్డగూడూరు, ఆత్మకూరు, వలిగొండ, రామన్నపేట, బీ.బీ.నగర్, బొమ్మలరామారం, రాజాపేట తదితర మండలాతో పాటు తుంగతుర్తి, నకిరేకల్, మునుగోడు నియోజకవర్గాల్లో వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిదులను, మాజీ ప్రజాప్రతినిధులను, కీలక నేతలను పార్టీలో చేర్చుకునేందుకు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వేసిన పాచికలు ఫలిస్తున్నారు. దీంతో చామల కిరణ్‌కుమార్‌రెడ్డి సునాయస విజయం గెలుస్తారన్న ధీమాతో ఆ పార్టీ ద్వితీయ శ్రేణి నాయకత్వం ధీమాతో ముందుకు పోతున్నారు. ఇదిలా ఉండగా భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాలలో భువనగిరి, ఆలేరు, జనగామ, తుంగతుర్తి, నకిరేకల్, మునుగోడు, ఇబ్రహీంపట్నం అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ శ్రేణులకు నయా జోష్ నింపే తరహాలో చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రచార శైలి కొనసాగుతున్నట్లు కనిపిస్తుంది. ఒక వైపు చేరికలను ప్రోత్సహించడంతో పాటు మరో వైపు గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పిదాలను ఎండగట్టడంతో పాటు పదేండ్ల తరువాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకుని వెళ్ళేందుకు పార్టీ కార్యకర్తలు సైనికుడి వలే పనిచేయాలని, ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి సాక్షాత్తు భువనగిరి పార్లమెంట్ కేంద్రంలో నిర్వహించిన రోడ్ షో కార్యక్రమంలో దిశా నిర్దేశ కార్యక్రమం, కార్యకర్తల్లో ఒక ఊపు ఇచ్చినట్లు కనిపిస్తుంది. కాగా ... ప్రధానంగా భువనగిరి జిల్లాలో డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి సారధ్యంలో జిల్లాలోని ఆలేరు, భువనగిరి, తుంగతుర్తి, నకిరేకల్, మునుగోడు ఎమ్మెల్యేలు సమన్వయం చేసుకుంటూ ప్రతిపక్ష పార్టీలు వేసే ఎత్తులకు పై ఎత్తులు వేస్తుండడంతో క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ మరింత బలపడే వాతావరణం కనిపిస్తుంది. పోలింగ్ సమయం దగ్గర పడుతున్న కొద్దిగా ప్రధాన పార్టీల అభ్యర్థులు చాలెంజ్‌గా తీసుకుంటున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎమరపాటుతో ఉండకుండా రాబోయే 13 రోజులు మరింత అప్రమత్తంగా ఉండి ప్రతి ఓటు కీలకంగా భావించి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపుకు దోహదపడాలంటూ రాజగోపాల్‌రెడ్డి చేస్తున్న కృషి కలిసి వచ్చే వాతావరణం కనిపిస్తున్నట్లు పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## ప్రతి ఓటరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

### ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే



**భువనగిరి ప్రభాతవార్త:** మే 13 పోలింగ్ రోజున ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు వేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత్ కే.జెండగే ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం భువనగిరి పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. మొత్తం 61 మంది అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చేయడం జరిగిందని, వీటిలో 10 నామినేషన్లను పరిశీలనలో తీరస్కరించడం జరిగిందని, 12 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారని, దీనితో 39 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని, వీరి కోసం 3 బ్యాలెట్ యూనిట్లను ఎన్నికల కమీషన్ ఏర్పాటు చేసిందని తెలిపారు. పోటీలో ఉన్న అభ్యర్థులకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఎన్నికల వ్యయం నమోదుపై అవగాహన కలిగించడం జరిగిందని తెలిపారు. మొత్తం 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి 2141 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 7 అసెంబ్లీ సెగ్మంట్లకు కలిపి మొత్తం 18,08,585 ఓటర్లు ఉన్నారని, వీరిలో 8,98,416 మంది పురుషులు, 9,10,090 మంది స్త్రీలు, 79 మంది ఇతరులు ఉన్నారని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో పారదర్శకమైన ఎన్నికల నిర్వహనకు 7 అసెంబ్లీ సెగ్మెంట్లలో స్టాటిస్టికల్ సర్వే లెన్స్, వీడియో సర్వైలెన్స్, వీడియో వీవింగ్ టీములు సంబంధించి 58 టీములు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల నిబంధనలు ఉల్లంఘన కాకుండా పర్యవేక్షిస్తున్నాయని, మొత్తం 245 సెక్టార్ ఆఫీసర్స్ క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారని, ఒక సెక్టర్ అధికారి 10 నుండి 12 పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షిస్తారని తెలిపారు. ఎన్నికల పర్యవేక్షణలో భాగంగా స్వాధీనం చేసుకున్న సీజర్ ఆభరణాలు, నగదును జిల్లా గ్రీవెన్స్ కమిటీ ఆధ్వర్యంలో ఉంచడం జరుగుతుందని, ఎన్నికలకు సంబంధం లేని వాటిని గ్రీవెన్స్ కమిటీ ద్వారా తిరిగి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. 7 నియోజకవర్గాలకు కలిపి ఇప్పటివరకు రూ.9,43,17,069 విలువ గల మద్యం, ఆభరణాలు, డ్రగ్స్, డబ్బు పట్టుకోవడం జరిగిందని తెలిపారు. సువిధ ద్వారా ఆన్లైన్ అనుమతులు పొందాలని, ఆఫ్ లైన్ అనుమతులు అయితే సహాయ రిటర్నింగ్ అధికారి కార్యాలయాలల్లో సంతకంతో దరఖాస్తులు ఇవ్వాలని, ప్రతినిధి ఎన్ కోర్‌లో నమోదు అవుతుందన్నారు. సి విజిల్ యాప్ అందరూ వినియోగించుకోవాలని, ఎన్నికల ప్రవర్తనా నియమాళి ఉల్లంఘనల పట్ల ఫిర్యాదులు చేయాలని, 1950 హెల్ప్ లైన్ కూడా వినియోగించుకోవాలని తెలిపారు. 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి అక్కడే డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటటు చేసినట్లు, జూన్ 4న కౌంటింగ్ భువనగిరి పట్టణంలోని అరోరా కాలేజీలో నిర్వహించడం జరుగుతుందన్నారు. స్వీప్ ప్రచార కార్యక్రమాల ద్వారా ఓటు హక్కు వినియోగంపై కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నదని, మే 13న అందరూ పోలింగ్ కేంద్రానికి వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటింగ్ శాతాన్ని పెంచాలని, అఖిలపక్షాల నాయకులకు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేష్ చంద్ర మాట్లాడుతూ.. పోలింగ్‌కు మరో 2 వారాల సమయం ఉందని, జిల్లాలోని 816 పోలింగ్ కేంద్రాలలో అన్ని బందోబస్తు చర్యలు తీసుకున్నామని, బందోబస్తు కోసం ఫోర్స్ వచ్చిందని, ఇప్పటి వరకు 6 ఎంసిసి ఉల్లంఘన కేసులు నమోదు చేశామని, ఎన్నికల నిబంధనలు అతిక్రమించకుండా ఎంసిసి టీములు పనిచేస్తున్నాయని, 3 చెక్ పోస్టులు పనిచేస్తున్నాయని, కొన్ని చెక్ పోస్టులు టెంపరరీ ర్యాండమ్ ద్వారా తనికీలు చేస్తున్నాయని, 3 చెక్ పోస్టులు పనిచేస్తున్నాయని, కొన్ని చెక్ పోస్టులు టెంపరరీ ర్యాండమ్ ద్వారా తనిఖీలు చేస్తున్నాయన్నారు. పోలింగ్‌కు 72, 48, 24 గంటల ముందు చేయవలసిన బందోబస్తు ఏర్పాట్లు, ఈవీఎం యంత్రాల భద్రత, కౌంటింగ్ కేంద్రం బందోబస్తు పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్కాస్టింగ్ ఏర్పాట్లు, మైక్రో అబ్జర్వర్ల పరిశీలన ఉంటుందని తెలిపారు. 21 ఆయుధాల లైసెన్సులకు సంబంధించి ఒక లైసెన్స్ క్యాన్సిల్ చేయడం జరిగిందని, 11 ఆయుధాలు బ్యాంక్ గార్డ్స్ వద్ద ఉన్నాయని, మిగతా ఆయుధాలను డిపాజిట్ చేసుకున్నట్లు, ఇప్పటి వరకు 571 మంది బైండోవర్ అయినట్లు తెలిపారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలకు సంబంధించి బందోబస్తు ఏర్పాట్లలో భాగంగా పోలీసు సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నామని, ఎన్నికల నియమాల అతిక్రమణ పట్ల సి విజిల్ యాప్, 1950 టోల్ ఫ్రీ నెంబరు వినియోగించుకోవాలని, ప్రజలు ఎక్కువ సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓట్లు వేయాలని, గత ఎన్నికల్లో మన జిల్లా పోలింగులో రోల్ మోడల్‌గా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్ పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు

### ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పీ చందనా దీప్తి



**నల్లగొండ, ప్రభాతవార్త, ప్రతినిధి:** పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఎస్ఐలు గౌసుద్దీన్, ప్రేమ్ కుమార్, ఏ.యస్.ఐలు మారయ్య, అమీద్ మోయినోద్దీన్, హెడ్ కానిస్టేబుల్ పెద్ద సైదులును మంగళవారం రోజున జిల్లా ఎస్పీ జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా సత్కరించి వారి చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించి పూర్తి ఆరోగ్యంతో నేడు పదవీ విరమణ పొందడం అభినందనీయం అన్నారు. తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యలతో కలిసి సంతోషంగా గడపాలని తెలిపారు. భవిష్యత్తులో ఏ విధమైన సమసనయలు తలెత్తినా వెంటనే తమను సంప్రదదించాలని వారికి తెలియజేశారు. అనంతరం పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబాల ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన అన్ని రకాల బెనిఫిట్స్ త్వరతగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్,ఎస్పీ,డిఎస్పీ రమేష్,ఏ.ఓ శ్రీనివాస్,సూపర్డెంట్‌లు సబిత, షబిర్,ఎస్పి, సీఐ రాఘవరావు, ఆర్ఐ సురప్పా నాయుడు, జిల్లా పోలీసు అదికారుల సంఘం అధ్యక్షులు జయరాజు,సోమయ్య పాల్గొన్నారు.